


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com


బుధవారం, 26 నవంబర్ 2025

అనంతపురం
శ్రీ సత్యసాయి

పేజీలు 15

పర్సంటేజీ వేయిస్తానని అజ్ఞాత వ్యక్తి హల్ చల్

# సదరం మాటున దోపిడీ




మోసపోతున్న లబ్ధిదారులు

పట్టించుకోని అధికార యంత్రాంగం

అనంతపురం, మేజర్ న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులను ఆదుకునేందుకు అదేవిధంగా వారిలో ఉన్న అనర్హులను గుర్తించేందుకు ప్రత్యేకంగా వికలత్వం నిర్ధారణ చేసే క్యాంపులను నిర్వహిస్తున్నారు. ఇదే అదనుగా భావించిన కొందరు దుండగులు అమాయకమైన లబ్ధిదారుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని సదరం మాటున దోపిడీకి పాల్పడుతున్నారు.

## హెచ్చరించినా పట్టించుకోని వైనం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించి జరుగుతున్న అనేక అంశాలను ఎప్పటి కప్పుడు నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలతో హెచ్చరించిన అధికారులను మాత్రం ఏమాత్రం చొరవ కనిపించడం లేదు. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మాటున అనేక వసూళ్లకు పాల్పడుతు న్నట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. అధికార యంత్రాంగం పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఏకంగా రాష్ట్ర ప్రభుత్వం 85% అధికంగా సదరం ఉంటే వారికి 15 వేల రూపాయల పెన్షన్ అందిస్తా మని చెప్పడంతో దీనిని ఆసరగా చేసుకొని కొందరు లబ్ధిదారులకు ఫోన్ చేసి మీకు 85% పైబడి సదరం పర్సంటేజ్ వేయిస్తానని నమ్మబలికి దోపిడీకి పాల్పడుతు న్నారు. దీనిని ఎప్పటికప్పుడు కట్టడి చేయాల్సిన అధికార యంత్రాంగం చోద్యం చూస్తున్నారు.

### ఆసుపత్రిలో ఉద్యోగి పేరుతో మోసం

తాను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉద్యోగిని అని నమ్మబలికి మీకు సదరం సర్టిఫికెట్ లో కేవలం 40 శాతం లోపు ఉందని తనకు 25 వేల రూపాయలను అందిస్తే 85% పైబడి వేయిస్తానని తన పేరు శివయ్య అని 93920 15493 నంబర్ నుంచి ఫోన్ చేసి లబ్ధిదారులను బురిడీ కొట్టిస్తున్నాడు. అదేవిధంగా తాను ఆసుపత్రికి సంబంధించి ఎలాంటి వివరాలనైనా నమోదు చేయిస్తానని వారితో నమ్మబలికి భారీ ఎత్తున వారితో డబ్బులు వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు వినిపి స్తున్నాయి. మీ అంశానికి సంబంధించి గతంలో కూడా ఆరోగ్యశ్రీ డబ్బులను వేయి స్తానని ఆసుపత్రిలోని వివిధ విభాగాలలో పశువులకు పాల్పడినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం అతను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రినే లక్ష్యంగా చేసుకుని తన కార్యకలాపాలను కొనసాగిస్తున్నాడు.

---

# పంచసూత్రాలతో అన్నదాతలను ఆదుకుంటాం

08

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పంచ సూత్రాలు ద్వారా అన్నదా తలను ఆదుకుంటామని మంత్రి సవితమ్మ అన్నారు



## నేడు భారత రాజ్యాంగ ప్రస్తావన సామూహిక పఠనం

### జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు (బుధవారం) ఉదయం 11.30 గంటలకు అన్ని కార్యాలయాల్లో రాజ్యాంగ ప్రస్తావన ను సామూహికంగా చదవాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో కలెక్టర్ పేర్కొన్నారు. సంవిధాన దినోత్సవాన్ని ప్రతి ప్రభుత్వ శాఖ, కార్యాలయం, సంస్థలో తగిన గౌరవంతో నిర్వహించాలని, రాజ్యాంగ విలువలపై అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమం ఎంతో ప్రాముఖ్యమైందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సామూహిక పఠనాన్ని నిర్వహించాలనే ఆదేశాలను జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని పోలీస్ శాఖ, అన్ని జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితర శాఖలు తమ తమ పరిధిలోని అధికారులతో కలిసి ఈ సామూహిక పఠన కార్యక్రమాన్ని నిర్వహించాల్సిందిగా సూచించారు.



## ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని కలిసిన అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్..

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీసుకెళ్లారు నేడు విజయవాడలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చంద్రబాబు ని ప్రత్యేకంగా కలిశారు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి చర్చించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణం గురించి చర్చించారు.

మిగతా 3లో

## కాళ్లు అరిగేలా తిరుగుతున్నా

# సమస్యలు పరిష్కారం కావడం లేదు!




రెవెన్యూ సేవలపై అర్జీదారులలో అసంతృప్తి

భూ సమస్యలు, వన్ బి అడంగల్, ఆన్లైన్ నమోదు, రీ సర్వే , పొజిషన్ సర్టిఫికెట్లు, పట్టాల మార్పు, ఇళ్ల పట్టాల కోసం.. అనంతపురం రూరల్, అర్బన్ పంచాయతీల్లోని మండల తహసిల్దా ర్ కార్యాలయంలో అర్జీలు అందజేసి.. వారాలు.. గడుస్తున్నా.. పరిష్కారం చూపడం లేదని.. పలు గ్రామీణ ప్రాంత సామాన్య రైతులు, ప్రజలు వాపోతున్నారు. చిన్న సమస్యలకు.. కూడా రెవెన్యూ అధికారులు .. నిబంధనలు చెబుతూ..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్

పది రోజులు సమయం పడుతుందని చెబుతూ.. కాలయాపన చేయడం తప్ప పరిష్కారం చూపడం లేదని... కార్యాలయం చుట్టూ తిరిగి వేసారి పోతున్నామని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మిగతా 2లో

## లింగ వివక్ష నిర్మూలనకు జాతీయ ప్రచారం ప్రారంభం..

జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

08

## మురడిలో అన్నదాత సుఖీభవ కరపత్రాలు పంపిణీ



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని మురడి పంచాయతీలో అన్నదాత సుఖీభవ కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని డి ఎల్ డి ఓ నాగేశ్వరరావు, తెదేపా నాయకుడు ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్ ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ చేపట్టారు.. ఈ సందర్భంగా అధికారులు నాయకులు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ తో కలిగే ప్రయోజనాలను రైతులకు, లబ్ధిదారులకు వివరించినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు చన్న వీర, తమ్మేపల్లి గోపాల్, తమ్మె పల్లి జయరాం, నాగయ్య, పరంధామయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు..

## బాదనహాల్‌లో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : రైతన్నల ఖాతాలో అన్నదాత సుఖీభవ నగదు పడడంతో రైతులు కళ్ళల్లో ఆనందం కనిపిస్తోందని తెదేపా పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు నేతృత్వంలో మంగళవారం హీరేహాళ్ మండల పరిధిలోనే బాధనహాల్ గ్రామంలో రైతన్న మీకోసం అనే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి అన్నదాత సుఖీభవ కరపత్రాలను లబ్ధిదారులకు అందించారు.. ఈ క్రమంలోనే అన్నదాత సుఖీభవ నగదు రైతులకు ఖాతాలో పడడంతో రైతులు కళ్ళల్లో హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కన్వీనర్ మోహన్ రెడ్డి తెలిపారు..

## గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో స్పోర్ట్స్ కోటాలో సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలోని గుత్తి మండలం గొల్లలదొడ్డిలోని గిరిజన గురుకుల పాఠశాలల్లో స్పోర్ట్స్ కోటా కింద 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి.. క్రీడా పోటీలు నిర్వహించి జోనల్ వారీగా.. జోనల్ వారీగా సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక పోటీలు ఈనెల 29న గొల్లల దొడ్డిలోని గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాలకు చెందిన విద్యార్థులు మాత్రమే అర్హులని, 6వ తరగతిలో 30 సీట్లు, ఏడవ తరగతిలో 30 సీట్లు (బ్యాక్లాగ్ ఖాళీలు) , 8వ తరగతిలో 19 సీట్లు(బ్యాక్లాగ్ ఖాళీలు) , 9వ తరగతిలో 19 సీట్లు (బ్యాక్లాగ్ ఖాళీలు) అర్హత తప్పనిసరిగా గిరిజనులై ఉండాలని తెలిపారు. విద్యార్థులకు క్రీడా పోటీలు 30 మీటర్ల లాంగ్ జంప్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 400 మీటర్ల పరుగు, మెడిసిన్ బాల్ ఫుట్, 10 మీటర్ల షటిల్ రన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు, ఈ అవకాశాన్ని గిరిజన విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.




## ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీపై సమన్వయ సమావేశం నిర్వహించిన డిఆర్‌పి ఆంజనేయులు

**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలం నందు గత ఆర్థిక సంవత్సరం 2024-25 లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ బృందం వారు బుధవారం నుండి పర్యవేక్షిస్తున్నట్లు డి ఆర్ పి ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఫేస్ వన్ కింద కూడేరు గోటుకూరు మరుట్ల గ్రామపంచాయతీలలో తనిఖీ మొదలవుతుంది అని అదేవిధంగా ఫేస్ టు కింద మిగిలిన 11 గ్రామపంచాయతీలు ఆడిట్ చేయడం జరుగుతుందనీ డిఆర్పి ఆంజనేయులు సమన్వయ సమావేశం నందు తెలపారు. ఈ కార్యక్రమంలో ఏపీవోలు పోలేరయ్య , తులసి ప్రసాద్ , ఈసీ రాజేష్ , సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగినది.

### అనంతపురం త్రీటౌన్

## పోలీసుల ఉక్కుపాదం!!

**తుని,అనంతపురం రూట్‌లో గంజాయి రవాణా రాకెట్ బహిర్గతం!!**

**4 కిలోల గంజాయి, 8 సెల్‌ఫోన్లు, బైకు, నగదు స్వాధీనం, ఏడుగురు విక్రేతలు అరెస్ట్!!**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో గంజాయి విక్రయ షాకులపై పోలీసులు మళ్లీ ఉక్కుపాదం మోపారు. జిల్లాలో అక్రమ మత్తు పదార్థాల రవాణా, అమ్మకాల నెట్‌వర్క్‌ను పూర్తిగా కుదిపివేసేలా త్రీటౌన్ పోలీసులు మరో గంజాయి ముఠాను పట్టుకుని సంచలనంగా నిలిచారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పనిచేసిన ఇన్స్పెక్టర్ జి. రాజేంద్రనాథ్ యాదవ్ నేతృత్వంలోని పోలీసు బృందం 4½ కిలోల గంజాయి, 8 మొబైల్ ఫోన్‌లు, రూ. 2,700 నగదు, ఒక బైక్‌ను స్వాధీనం చేసుకుంది. మొత్తం ఏడుగురు విక్రేతలను అరెస్ట్ చేయడం ద్వారా మరో పెద్ద ముఠా నడివీధిలోనే కుప్పకూలింది. తునిలో కొనుగోలు ,రైలులో రవాణా, ఏపీలో అమ్మకాల ముఠా. విశాఖ జిల్లా తుని రైల్వే స్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తుల నుండి చౌక దరలకు గంజాయి కొనుగోలు చేసి, రైల్వే మార్గం ద్వారా అనంతపురానికి తరలించి ఇక్కడి యువతకు ప్యాకెట్ల రూపంలో అమ్ముతున్న రాకెట్ ఇది. అరెస్టయిన వారిలో ఎట్టి మనోజ్ కుమార్, షేక్ అస్లాం బాష,బబ్లూ గంజాయి అలవాటుతో పాటు అక్రమ ఆదాయంపై మోజు పెంచుకోవడంతో నెల క్రితం హాజీ రహమత్, కురుగుంట బువ్వమ్మతో జట్టు కట్టారు. తర్వాత మరిన్ని నలుగురిని చేరదీసి గంజాయి రవాణా,విక్రయ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఈ ముఠా తునిలో కేజీకి రూ. 5,000 చొప్పున 10 కేజీల గంజాయి కొనుగోలు చేసి రైలులో అనంతపురానికి తీసుకొచ్చింది. కర్నాటక బాగేపల్లిలో 4 కేజీల గంజాయి కేజీకి రూ.18,000కు అమ్మకం,అనంతపురంలో 100 గ్రాముల చిన్న ప్యాకెట్లుగా మార్చి ప్యాకెట్‌కు రూ. 2,000 రేట్,మిగిలిన 4½ కిలోలు అమ్ముకొంటుండగానే పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. **అరెస్ట్ ఎలా జరిగింది? :** 24.11.2025 సాయంత్రం 5 గంటలకు అనంతపురం రూరల్ మండలం రాజీవ్ కాలనీ నుంచి నేషనల్ పార్క్‌కి వెళ్లే నాగులకట్ట వద్ద ప్రత్యేక సమాచారంతో త్రీటౌన్ పోలీసు బృందం దాడి చేసింది. ఇన్స్పెక్టర్ జి. రాజేంద్రనాథ్ యాదవ్, సబ్ ఇన్స్పెక్టర్ సి. వెంకటేశ్వర్లు, సిబ్బంది చాకచక్యంగా ట్రాప్ చేసి,మొత్తం ఏడుగురినీ అదుపులోకి తీసుకున్నారు. అభినందించిన ఎస్పీ. ఈ పురోగతిని అభినందిస్తూ జిల్లా ఎస్పీ, త్రీటౌన్ పోలీసులు చూపిన అప్రమత్తత, అంకితభావాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు.

## బాల్య వివాహాలు వద్దు.. చదువు ముద్దు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** చదువుతో బంగారు భవిష్యత్తు ఉంటుందని.. బాల్య వివాహాలతో.. భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని విద్యార్థులకు ఐసిడిఎస్ పిడి అరుణకుమారి సూచించారు. అనంతపురం రూరల్ మండలం కురుగుంట కస్తూరిబా బాలికల పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ పిడి అరుణకుమారి, డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాజశేఖర్ బాబు, శ్రీనివాసరావు, లోక్ అదాలత్ అధ్యక్షులు శ్రీనివాస రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పిడి అరుణకుమారి మాట్లాడుతూ శిక్షణ అవగాహన కార్యక్రమాన్ని బాలికలు సద్వినియోగం చేసుకొని బాల్యవివాహాలకు దూరంగా ఉండాలన్నారు. బాలలపై జరిగే హింస దోపిడీ వ్యతిరేకించాలని, బాలల రక్షణ చట్టాలు పూర్తిగా అవగాహన చేసుకోవాలని సూచించారు. నవంబర్ 25 అంతర్జాతీయ మహిళల హింసకు వ్యతిరేక దినంగా జరుపుకుంటామని, మహిళలు హింసకు వ్యతిరేకంగా పోరాడాలని ఎవరైనా హింసకి గురైనట్లయితే వెంటనే 181 హెల్ప్ లైన్ కు లేదా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గృహహింస విభాగంలో సంప్రదించాలని కోరారు.డిఎల్ఎస్ సెక్రటరీ శ్రీ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ బాల్యవివాహాలు సామాజిక రుగ్మతలని, బాలికలు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని బాగా చదువుకొని ప్రయోజకులు అవ్వాలని తెలిపారు.లోక్ అదాలత్ అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలలపై జరిగే వేధింపులు, హింసపై వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు సంప్రదించాలని తెలిపారు. మిషన్ కోఆర్డినేటర్ డాక్టర్ బి ఎన్ శ్రీదేవి మాట్లాడుతూ బాల్యవివాహాలు లేని అనంతపురంలో సాధించడంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతోనే సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా సమన్వయకర్త కృష్ణమాచారి మాట్లాడుతూ బాలికలను రక్షిద్దాం బాలికలను చదివిద్దాం అనే ఉద్దేశంతో మహిళా శిశు సంక్షేమ శాఖ డిసెంబర్ 12వ తారీకు వరకు అనంతపురం జిల్లాలోని అన్ని కేజీబీవీ లలోని రోజుకు రెండు చొప్పున ఒకరోజు పాఠశాలలను ఏర్పాటు చేసి బాలికలకు అనే అంశాల పైన పూర్తిస్థాయి ట్రైనింగ్ కార్యక్రమాన్ని, పాటల పోటీలను ఏర్పాటు చేసి బాలికల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసి వారికి సర్టిఫికెట్ , బహుమతి కూడా డిపార్ట్మెంట్ ద్వారా అందజేస్తున్నామని తెలిపారు. మహిళ పోలీస్ స్టేషన్ సీఐ వెంకటేశ్వర్లు, కేజీబీవీ ప్రిన్సిపల్ నర్మదా,సూపర్ వైజాగ భారతి, ఓ ఎస్ సి సెంటర్ అడ్మిన్ శాంతమని, లీగల్ ఆఫీసర్ సంధ్యారాణి, శ్రీ ఇర్ఫాన్ చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్. శ్రీమతి ఉమా దేవి, రెడ్స్ ఎన్జీవో సీఈవో శ్రీమతి బానుజ, రజియా పాల్గొన్నారు.

## ఘనంగా గ్యార్మి వేడుకలు

- **అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న హీరాపురం ఫయాజ్ బాషా**
- **పెద్ద ఎత్తున పాల్గొన్న ముస్లిం మత పెద్దలు ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు**



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణంలోని బండ మసీద్ దగ్గర ఉన్న జెండా కట్ట వద్ద గార్వి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. గార్వి పండుగను పురస్కరించుకొని వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి, ఫయాజ్ భాష ట్రస్ట్ చైర్మన్ హిరాపురం ఫయాజ్ భాష అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ముందుగా ఆయన ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమానికి ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## కాళ్లు అరిగేలా తిరుగుతున్నా సమస్యలు పరిష్కారం కావడం లేదు

**మొదటి పేజీ తరువాయి** : రాజకీయ పలుకుబడి ఉన్నవారికి, ఆదాయం తెచ్చిపెట్టే అనుకూలమైన కొంతమంది వ్యక్తులు ద్వారా వచ్చే పనులను మాత్రమే కార్యాలయంలో రెవెన్యూ అధికారులు నిబంధనలు పక్కనపెట్టి.. వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎప్పటికప్పుడు చకచక పూర్తి చేస్తున్నారు. చివరకు ప్రజలు, విద్యార్థులు తహసిల్దార్ కార్యాలయానికి కులము, ఓబిసి, తదితర సర్టిఫికెట్లు జారీ కావాలన్నా... కార్యాలయాల్లోకు వెళితే.. అక్కడ రెవెన్యూ సిబ్బంది.. ఇప్పుడు అధికారులు లేరు క్యాంపుకు వెళ్లారు... ఇంత అమౌంట్ ఇచ్చిపోండి.. సాయంత్రం రండి.. పని అయిపోతుందని వందల రూపాయలు వసూలు చేసుకుంటున్నారు. ఇలా రెవెన్యూ సేవలపై అర్జీదారులు, సమస్యలపై వచ్చే ప్రజలలో అధికారులపై అసంతృప్తి వ్యక్తం అవుతుంది.

## ఇసుక అక్రమ రవాణా... పట్టించుకునే నాథుడే కరవయ్యారు




బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం కందేపల్లి, వలన గుడ్డం హగరివేదవతి నదిలో ఇసుక తవ్వుకొని అక్రమ రవాణా జరుగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఇసుకను త్రవ్వకాలు చేపట్టి ట్రాక్టర్ ద్వారా పట్టణాలకు తరలిస్తున్నారు. దీంతో భూగర్భ జలాలు అడగంటి పోతున్నాయి. పట్టపగలే ఇసుక అక్రమ రవాణా కొనసాగుతున్న సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి నూతన ఆలయ నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి శాశ్వత సభ్యత్వం కోసం రూ.2,01,116లు విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేసిన షిరిడి సాయి ఆగ్రోస్ మమత భరత్ ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాఘవేంద్ర, కార్యదర్శి నిమ్మకాయల రాము, డైరెక్టర్ కుటాల నారాయణ పాల్గొన్నారు.

# హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

## మీడియా సమావేశంలో వీహెచ్ పీ నాయకులు



రాయదుర్గం, మేజర్ న్యూస్: హిందూ దేవుళ్లు, హిందూ దేవాలయాలు, హిందూ సాంప్రదాయంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని విశ్వహిందూపరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు దేవిరెడ్డిపల్లి రాజేష్ అన్నారు. స్థానిక వీహెచ్పీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల హైదరాబాదు లోని ఒక సినిమా టైటిల్ లాంచింగ్ వేడుకల్లో సినీ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి హిందువుల ఆరాధ్య దైవమైన ఆంజనేయ స్వామి గురించి అనుచితంగా వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అలాగే టీవీ యాంకర్ శివజ్యోతి ఇటీవల తిరుపతి దర్శనానికి వెళ్లి స్వామి వారి లడ్డూ ప్రసాదం గురించి తన బంధువులతో కలిసి అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వీడియోలు పోస్టు చేయడం పై యావత్ హిందూ సమాజం ఆగ్రహం వ్యక్తం చేస్తోందన్నారు. సనాతన ధర్మం అయిన హిందూధర్మం పై గౌరవంగా వ్యవహరించాల్సిన సెలెబ్రిటీలు ఇష్టానుసారంగా మాట్లాడడం, వీడియోలు పోస్టు చేయడం సహించరానిద న్నారు. వారు వెంటనే హిందూసమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో సమాజంలో తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీ తాలూకా అధ్యక్షులు మద్దిలేటి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మాదుగుండె మల్లికార్జున, బజరంగదళ్ సంయోజక్ వగ్గా ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఖాతా దారులకు మరిన్ని ఉత్తమ సేవలు అందిద్దాం

### లీడ్ బ్యాంకు మేనేజర్



రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : నియోజకవర్గం పరిధి బ్యాంకు లలో ఖతదారులకు మరిన్ని ఉత్తమ సేవలు అందించాలని లీడ్ బ్యాంకు మేనేజర్ నరేష్ కుమార్ పేర్కొన్నారు మంగళవారం రాయదుర్గం పట్టణం ఎంపిడిఓ కార్యాలయంనందు మీటింగ్ హాల్ లో ఎల్డిఎం నరేష్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జాయింట్ మండల్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఐకెపి వెలుగు బ్యాంక్ లింకేజ్ యాంకర్ పర్సన్ సుభద్రమ్మ, మెప్మా కో ఆర్డినేటర్ నారాయణ రెడ్డి, ఏపిఎం ఆంజనేయులు, వివిధ బ్యాంక్ ల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్డిఎం మాట్లాడుతూకేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ల ప్రాయోజిత స్కీములు, వ్యవసాయ, మహిళా సంఘాల లోన్ లపై సమీక్షించారు. ఆయా బ్యాంక్ మేనేజర్ లకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

## పట్టణ పరిశుభ్రతకు ఇంటింటా చెత్త సేకరణకు ఎలక్ట్రానిక్ ఆటోలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో ఇంటి నుండి నేరుగా చెత్తను సేకరించి ఎలక్ట్రానిక్ ఆటోల ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలించడం ద్వారా ప్రజలు ఎవరు చెత్తను మురికి కాలువలో మరియు రహదారుల్లో పడవేయక నేరుగా ఇంటి నుండి ఎలక్ట్రానిక్ ఆటోల ద్వారా సేకరించి అక్కడ నుండి డంప్ యార్డు కు తరలించడం జరిగితే ఎక్కడ చెత్త పేరుకుపోయే అవకాశం లేదని తద్వారా పట్టణం పరిశుభ్రంగా ఉంటుందని అందుకు చెత్త సేకరణకు తరలింపుకు ఎలక్ట్రానిక్ ఆటోలు ఎంతగానో ఉపయోగపడతాయని మున్సిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. 15 ఆర్థిక సంఘం నిధుల నుంచి 9 ఆటోలు ట్రెండర్ ప్రక్రియ ద్వారా యూలర్ కంపెనీ నుండి మూడు ఆటలు మున్సిపల్ కార్యానికి వచ్చాయి. వీటిని మున్సిపల్ చైర్పర్సన్ డిఈ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్యలు పరిశీలించారు. వాటి పనితీరు గురించి కంపెనీ వారితో అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా హైడ్రాలిక్ ద్వారా ఈ ఆటోలు అధునాతనంగా తయారు చేయడం జరిగిందని తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించి దాన్ని డంప్ యార్డుకు వేర్వేరుగా అందించడం జరుగుతుందన్నారు. ఒక ఆటో ఖరీదు 11లక్షల కాగా ఇంకా ఆరు ఆటోలు రానున్నాయని పట్టణంలో 43 సచివాలయంకు 43 ఎలక్ట్రానిక్ ఆటోలు తెప్పించే ప్రయత్నంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఉన్నట్లు చైర్పర్సన్ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ దస్తగిరి, డిఈలు లోకేష్, మదన్, ఏఈలు రాజేంద్ర, శంకర్, కౌన్సిలర్ నాగేంద్రమ్మ, దుర్గా నవీన్, నాయకులు నజీర్ అహ్మద్, భార్గవ్, అమీన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి - ఎమ్మెల్యే జయరాం



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పిలుపునిచ్చారు. గుంతకల్లులోని వెలుగు కార్యాలయంలో మంగళవారం 'మన డబ్బులు-మన లెక్కలు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వెలుగు సంఘాల మహిళలకు అందజేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ రుణాలను వ్యాపారాలకు వెచ్చించి ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన సూచించారు. గతం కంటే సంఘాలకు కావలసిన రుణాలను బ్యాంకులు, శ్రీనిధి, ఉన్నతి, మరియు సామాజిక పెట్టుబడి నిధి ద్వారా మహిళా సంఘాలు అందుకుంటున్నాయి. విద్యాలక్ష్మి పథకం ద్వారా మీ పిల్లల చదువులకు నాలుగు శాతం వడ్డీతోనే రుణాల అందించబోతున్నారు. కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మీ పిల్లల వివాహాలకు నాలుగు శాతం వడ్డీతోని రుణాలు అందించబోతున్నారు. మన డబ్బులు మన లెక్కల యాప్ ద్వార మీరు చెల్లించిన డబ్బుల వివరాలు మీరే తెలుసుకోవచ్చునన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నియోజకవర్గం పరిధిలోని గుంతకల్లు, గుత్తి, పామిడి, మండలాల్లోని 1451 సంఘాల్లోని 8199 సభ్యులకు 82 కోట్ల నాలుగు లక్షల రూపాయలు మెగా చెక్ ఎమ్మెల్యే మహిళలకు అందించడం జరిగినది.

## సర్దార్ 150 కార్యక్రమంలో శ్రీ లలిత నాట్యాలయ విద్యార్థుల నృత్య ప్రదర్శన



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు శ్రీ లలిత నాట్యాలయ విద్యార్థులు యూనిటీ మార్చ్ సర్దార్ 150 కార్యక్రమంలో అద్భుతమైన సాంప్రదాయ నృత్య ప్రదర్శన చేశారు. బీరప్ప గుడి సర్కిల్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మా విద్యార్థులు భారతీయ సాంప్రదాయ కళల అందాన్ని ప్రతిబింబిస్తూ క్లాసికల్ డాన్స్‌ను సమర్పించారని, దేశ ఐక్యత, సాంస్కృతిక సంప్రదాయాలను జ్ఞాపకం చేస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో మా విద్యార్థుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. పిల్లల ప్రతిభను ప్రోత్సహించిన నిర్వాహకులకు మరియు సహకరించిన తల్లిదండ్రులకు శ్రీ లలిత నాట్యాలయ సభ్యులు ఏం లక్ష్మీ దుర్గ కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని కలిసిన అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్

›› మొదటి పేజీ తరువాయి

ఇందుకు సంబంధించి డిపిఆర్ లు కూడా సిద్ధం చేశామని.. ప్రజల ఇబ్బంది దృష్ట్యా వీటికి వెంటనే నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. వీటిపై ముఖ్య మంత్రి చంద్రబాబు కూడా సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గంలో పార్టీ వ్యవహారాల గురించి కూడా సీఎం ఆరా తీశారు. నూతన కమిటీల ఏర్పాటు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు వంటివాటి గురించి చర్చించారు.

## ఇంటి డాక్యుమెంట్లు పోయినవి

అనంతపురం జిల్లా, తాడిపత్రి మండలం,తాడిపత్రి గ్రామం డోర్ నం: 5/332 ఇంటిలో నివసించు దర్గా షబానా w/o షరీఫ్ అను నేను 2025 సంవత్సరం నవంబర్ 10 వ తారీకు రోజున గన్నివారిపల్లి నుండి ఇంటి కి వెల్లు దారిలో నా ఇంటి ఒరిజినల్ రిజిస్టర్డ్ లింక్ డాక్యుమెంట్ పోగొట్టుకు పోయినాయి, అనంతపురం జిల్లా, తాడిపత్రి SRO రిజిస్టర్డ్ కబాడినా డాక్యుమెంట్ నంబర్ 499/1971 ఒరిజినల్ డాక్యుమెంట్ ఎవరికి అయిన దొరికినచో ఈ క్రింది నంబర్ కి తెలుప వలసినదిగా మనవి.

ఫోన్ నంబర్ : ‍91 9849579770

## నడిమివంక, మరువవంక ప్రొటెక్షన్ వాల్స్‌ను నిర్మించండి

### జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : విజయవాడలో మంత్రి నిమ్మల రామానా యుడుని కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మరువ వంక ప్రొటెక్షన్ వాల్ కో సం అంచనాలు సంబంధించిన నివేదికల ను సమర్పించారు వంకలకు ప్రొడక్షన్ వాల్స్ లేకపోవ డం వలన వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తుతున్నా యి అని చాలా కాలనీలో నీట మునిగే అవకాశం ఉందన్నారు దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి నిమ్మల రామానా యుడు త్వరలోనే నిధులు మంజూరు చేసేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## కలేకుర్తిలో కోటి సంతకాలు సేకరణ



కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్ మండల పరిధిలోని కలేకుర్తి గ్రామం నందు రాయదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి ఆదేశాల మేరకు రచ్చబండ మరియు కోటి సంతకాలు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఉషారాణి మరియు కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరు నుండి సంతకల సేకరణ నిర్వహించారు. రచ్చబండ కార్యక్రమంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం కాకుండా ఆపడానికి కోటి సంతకాలు నిర్వహిస్తున్నట్లు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏ వన్ కాంట్రాక్టర్ జయరాం రెడ్డి, కలేకుర్తి సర్పంచ్ భాస్కర్ రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆదమరిస్తే అంతే గతి



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం గోవిందవాడ, కల్లవల్లి రహదారిలో రోడ్డుకు రంధ్రం ఏర్పడడంతో ప్రయాణికులు ఆదమరిస్తే అంతే గతి. ఈ రోడ్డుకు రంధ్రం ఏర్పడి రెండు నెలలు గడుస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఈ రహదారి మీదుగా ప్రతిరోజు వందలాది వాహనాలు బస్సులు రాకపోకలు సాగుతున్నాయి. గత వారం రోజుల క్రితం ఈ రంధ్రంలో పడి ఒక వ్యక్తి గాయాలకు గురయ్యారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డుకు పడిన రంధ్రాన్ని వెంటనే మూసివేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## పుట్టపర్తి పురపాలక సంఘము

### "ఇ" ప్రోక్యుర్‌మెంట్ టెండర్ నోటీసు

నెం:75/2025/E1 తేది:24-11-2025

క్రింద తెలిపిన పనులకు అర్హులైన వారి నుండి టెండర్లు పిలవడమైనది.

| పని పేరు | పనుల సంఖ్య | అంచనా మొత్తము |
|---|---|---|
| సాధారణ నిధులు | 1 నెం. | 5.00లక్షలు |

ఆన్‌లైన్ లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది 25-11-2025 ఉ॥10.30గం॥లకు

ఆన్‌లైన్ లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ చివరి తేది: 02-11-2025 సా॥5.00గ॥లకు

బిడ్ తెరిచే తేది : 02-11-2025 సా॥5.30గం॥లకు

తదుపరి వివరములకు: http://tender.apeprocurement.gov.in/ "ఇ" ప్రొక్యూర్ మెంట్ ప్లేస్‌లో పొందవచ్చును.

ఆఫీసు చిరునామా: కమీషనర్, పుట్టపర్తి పురపాలక సంఘము, ఫోన్ నెం: 9515133115

**Note:** *Any addendum/Corrigedum/Bid Clarification/Time Extension shall be issued on the website only. No seperate process Notification shall be issued.*

కమీషనర్,
పుట్టపర్తి మునిసిపాలిటీ

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026పై శిక్షణ కార్యక్రమం..



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంగళవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – 2026కు సంబంధించి ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, ఈడిటిలు, ఈఎస్ఏఎస్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. విజయవాడ చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు 27వ తేదీలోపు ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, ఈడిటిలు మరియు ఈఎస్ఏఎస్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించగా, ఈ విషయమై ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, ఈడిటిలు మరియు ఈఎస్ఏఎస్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్‌ఓ ఏ.మలోల మాట్లాడుతూ 2002 ఓటర్ లిస్ట్ లో ఉన్న వారి జాబితా ప్రకారం 2025 ఓటర్ లిస్ట్ లో వారి వారసులతో మ్యాపింగ్ చేయమని, పెండింగ్ క్లయిమ్స్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, ఈడిటిలు మరియు ఈఎస్ఏఎస్ లు వారి నియోజకవర్గాలలో బిఎల్‌ఓలు, సూపర్ వైజర్ లు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, ఎలక్షన్ సెల్ డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, ఈడిటిలు మరియు ఈఎస్ఏఎస్ లు పాల్గొన్నారు.

## నేడు మున్సిపల్ షాపింగ్ రూముల వేలం



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణంలోని పాతబస్టాండ్ ఎదురుగా కూరగాయల మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ లో ఉన్న 46 షాపు రూములను గుడ్ విల్ పద్ధతిలో నేడు వేలం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి మంగళవారం తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న 6 షాపింగ్ రూములు, మొదటి ఫ్లోర్ లో ఉన్న 40 షాపింగ్ రూములను బుధవారం ఉదయం 11 గంటలకు మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో వేలం వేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన వారు బహిరంగవేలంలో పాల్గొనాలని ఆయన కోరారు.

## బెళుగుప్ప మండలంలో "రైతన్న మీకోసం" కార్యక్రమం



**బెళుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగవరం, శీర్పి గ్రామాల్లో, ఉద్యాన అధికారి కృష్ణ తేజ, ఉద్యాన శాస్త్రవేత్త, యుగంధర్ రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అరటి తోటల్లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఉద్యాన అధికారి మాట్లాడుతూ అరటి రైతులకు నాణ్యతతో కూడిన పంట రావడానికి పాటించాల్సిన జాగ్రత్తలు, సూచనలు వివరించారు. తద్వారా క్వాలిటీతో కూడిన అరటి పంటకు బెంగళూరు, హైదరాబాదు మరియు ఇతర మార్కెట్లో రైతులకు సరైన గిట్టుబాటు ధర లభిస్తుందని వివరించారు. మరియు మరొక వారంలో అరటికి సరైన గిట్టుబాటు ధరలు లభిస్తాయాని తెలిపారు. అనంతరం ఉద్యాన శాఖ ప్లాస్టిక్ క్రేట్స్ పండ్ల తోటలకు (250/హెక్టారుకి) మరియు కూరగాయల (100/హెక్టారుకి) పంటలకు కొని బిల్ ఇచ్చినట్లుయితే ఎస్సీ/ఎస్టీ/బీసీ/ఓసి రైతులకు మరియు మామిడి ఫ్రూట్ కవర్లు 50% రాయితీ కల్పిస్తున్నట్లు మరియు ఎస్సీ/ఎస్టీ రైతులకు అన్ని టార్గెట్స్ అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని ప్రతి ఉధ్యాన రైతు సద్వినియోగం చేస్కుకోవాలని, అరటి పంటలోని సస్యరక్షణ చర్యలు – చీడపీడల గురించి రైతులకు సలహాలు, సూచనలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ కె సిబ్బంది, అరటి దళారులు, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలం నేమ కల్లు గ్రామంలో వెలిసిన ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి మూలవిరాట్ కు వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. స్వామివారిని దర్శించుకోవడానికి ఆంధ్ర, కర్ణాటక చెందిన భక్తులు తరలి వచ్చి పూజల అభిషేకాలు చేయించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు అర్చకులు అనిల్ కుమార్ తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఎక్కడి చెత్త అక్కడే..!!

**ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో పారిశుద్ధ్య లోపం**

**పట్టించుకోని అధికార యంత్రాంగం**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పారిశుద్ధ్య లోపం పెద్ద ఎత్తున దాపురించింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణం చెత్త మయంగా మారింది. ఎక్కడి చెత్త అక్కడ ఉండడంతో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతోంది. ఇటీవల కాంట్రాక్టర్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పరిశుద్ధ పనులను పకడ్బందీగా చేయాల్సి ఉండగా ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడ చూసినా చెత్త దర్శనమిస్తోంది. అతనిని ప్రశ్నించాల్సిన అధికారులు అతనికి తొత్తుగా మారిపోయారు. మామూళ్ల మత్తులో తూగుతున్న అధికార యంత్రాంగం ఉండడంతో ఇలాంటి పరిస్థితి నెలకొందని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇటీవల చోటు చేసుకుంటున్నా అనేక వ్యవహారాల కారణంగా ఆసుపత్రిలో పారిశుధ్యం పూర్తిగా లోపించిందని వాపోతున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితో పాటు ప్రభుత్వ మెడికల్ కళాశాల ఉన్నాయి. వాటిలో కూడా పూర్తిగా చట్టమయంగా మారి రోగులకు తీవ్ర అసౌకర్యంగా ఉంటుంది. ఎప్పటికప్పుడు నిఘా పెట్టి పరిశుద్ధ పనులను వేగవంతంగా చేపట్టాల్సిన అధికార యంత్రాంగం పూర్తి నిర్లక్ష్యం వహిస్తుండడంతో పరిస్థితి ఇలా ఉందని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని వ్యవహారంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్న అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చొరవతో వ్యవహరించాలని కోరుతున్నారు.

## అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజా చేసిన రాష్ట్ర మంత్రి సవితమ్మ**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలనా సాగిస్తావుందని బిసి సంక్షేమ చేనేత జోళి శాఖ మంత్రి సవితమ్మ అన్నారు. గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని వినాయక నగర్, గుమ్మయ్య గారిపల్లిలో స్థానిక టిడిపి నాయకులు కూటమి నాయకులతో కలిసి సీసీ రోడ్డుకు మంత్రి భూమి పూజ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతు వినాయక నగర్లో రూ.10లక్షలు, గుమ్మయ్యగారిపల్లిలో రూ 13.50లక్షల నిధులతో సీసీ రోడ్డుకు వేయనునట్లుగా ఆమె తెలిపారు. గత వైసీపీ పాలనలో సీసీ రోడ్లు వేయకుండా గాలికి వదిలేశారని, కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామాల్లో సీసీ రోడ్లు వేస్తూ గ్రామాలను అభివృద్ధి దశగా ముందుకు సాగుతున్నామని, మండల పరిధిలోని పలు రోడ్లను విడుదల వారీగా వేస్తామని, ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ వస్తున్నామని, గత వైసిపి పాలన రోడ్ల పరిస్థితి చాలా అధ్వానంగా ఉండేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విడుదల వారీగా రోడ్లన్నీ వేస్తున్నామని, ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంలోపే అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన ఘనత ఒక్క కూటమి ప్రభుత్వానికే సాధ్యమని, ఎన్ని కష్టాలు ఎదురైనా గ్రామాలను అభివృద్ధి చేసి తీరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, సర్పంచ్ సరోజనగేనాయక్, జిల్లా కార్యదర్శి నరసింహప్ప, మాజీ సర్పంచ్ నరేష్, నిమ్మల శ్రీధర్, మాజీ యంపిపి విద్యాధరణి, ఉమర్ ఖాన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, ఉత్తమ రెడ్డి, మహమ్మద్, రూషబాదేవుడు, వెంకటరెడ్డి, చంద్ భాష, అజుముత్యుల్లా, గిరి, స్థానిక టిడిపి నాయకులు, కూటమి నాయకులు, ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సురేంద్ర బాబు చొరవతోనే భైరసముద్రం చెరువుకు జలకళ

**అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేయించారు**

**ప్రభుత్వం చేసే మంచి పనులను అభినందించాలి**

**బీటీపీ కాలువ ప్రవాహాన్ని పరిశీలించిన టీడీపీ కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు**



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రత్యేక చొరవ, అధికారులతో జరిపిన సంప్రదింపుల వల్లే నేడు భైరసముద్రం చెరువుకు బీటీపీ జలాలు వచ్చాయని టీడీపీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు పేర్కొన్నారు. మంగళవారం ఆయన భైరసముద్రం గ్రామంలో బీటీపీ కాలువ ద్వారా చెరువుకు నీరు వస్తున్న ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పాలబండ్ల శ్రీరాములు మాట్లాడుతూ భైరసముద్రం చెరువుకు నీరు అందించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే సురేంద్ర బాబు స్వయంగా అధికారులతో మాట్లాడి, నీటిని చెరువులోకి విడుదల చేయించారని తెలిపారు. ఎమ్మెల్యే కృషి ఫలితంగానే కాలువ ద్వారా నీరు పరవళ్లు తొక్కుతూ చెరువుకు చేరుతోందన్నారు. రైతుల మేలు కోసం ప్రభుత్వం, ఎమ్మెల్యే చేస్తున్న ఇటువంటి మంచి పనులను ప్రతిపక్షాలు కూడా గమనించి అభినందించాలని, అనవసర విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. చెరువు నిండుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రభావతి, బీఎస్ ఎన్ ఎల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు అమర రామ్మోహన్, భైరసముద్రం ఆయకట్టు ఛైర్మెన్ వెంకటేశులు, లక్ష్మన్న, మాజీ ఎంపీటీసీ లింగన్న, సిద్ధప్ప, మండల ప్రధాన కార్యదర్శి తలారి భీమప్ప, సింగిల్ విండో ప్రెసిడెంట్ అంకె ఓబులేసు, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి కురు గౌడ, గ్రామ కమిటీ అధ్యక్షులు కురు మల్లి, సర్పంచ్ వనిత మల్లికార్జున, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యను తక్షణమే పరిష్కరించాలి

**అరటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**తక్షణమే రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి**

**రైతులకు మేలు చేస్తామంటూ ప్రకటనలకే కూటమి ప్రభుత్వం పరిమితం - మాజీ ఎంపీ తలారి రంగయ్య**



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోకుండా, రైతులకు మేలు చేస్తున్నామని కూటమి ప్రభుత్వం ప్రకటనలకే పరిమితం అయిందని మాజీ ఎంపీ తలారి రంగయ్య మండిపడ్డారు. అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్ కు జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రాంరెడ్డి, కళ్యాణదుర్గం ఇంచార్జ్ మాజీ ఎంపీ తలారి రంగయ్య, విశ్వేశ్వర్ రెడ్డి, సాకె శైలజనాథ్ , రైతులతో కలిసి కలెక్టర్కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అరటి రైతులను ఆదుకోవాలని, జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటలకు, ప్రభుత్వం ప్రకటించిన కనీస ధరకు కొనుగోలు చేసే విధంగా, ఏర్పాటు చేయాలని తలారి రంగయ్య డిమాండ్ చేశారు. రైతులకు మేలు చేస్తామంటూ పెద్ద పెద్ద బ్యానర్ల ద్వారా ప్రభుత్వం ప్రకటించడమే తప్ప, రైతులను ఆదుకునే దాఖలు లేవన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు గిట్టుబాటు ధరించి గత ప్రభుత్వం అండగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం తక్షణమే రైతులు పండించిన పంటలకు కనీస ధర ప్రకటించి, రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర అందకపోతే కళ్యాణదుర్గం పట్టణంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మాజీ ఎంపీ తలారి రంగయ్య హెచ్చరించారు.

# సాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం దిశగా అడుగు

## - మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలతో ధర్మవరం సాగునీటి ప్రాజెక్టు వేగవంతం - పరిశీలించిన హరీష్ బాబు



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గ రైతులకు శుభవార్తగా, సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, నీటిపారుదల శాఖ అధికారులు చేపట్టిన పరిశీలనలు వేగవంతమయ్యాయి. ఆత్మకూరు మండలం౦ పంపనూరు గ్రామం వద్ద నుంచి నీరు తరలింపు మార్గాలపై ప్రత్యక్షంగా పరిశీలనలు నిర్వహించారు. హెచ్.ఎన్.ఎస్.ఎస్ (హంద్రీ–నీవా సుజల స్రవంతి) కెనాల్ నుండి పీఏబీఆర్ (పెన్నా అహోబిలం బ్యాలెన్స్ రిజర్వాయర్) కి నీటిని తరలించి, అక్కడి నుండి ధర్మవరం రూరల్, బత్తలపల్లి, తాడిమర్రి మండలాలకు సాగునీటిని అందించే ప్రక్రియకు మూడో విడత పరిశీలన విజయవంతమైంది. ఆత్మకూరు మండలం పంపనూరు గ్రామం వద్ద ఉన్న హెచ్.ఎన్.ఎస్.ఎస్ కెనాల్ నుండి పీఏబీఆర్ కెనాల్‌కు నీరు మళ్లించే సదుపాయంపై నీటిపారుదల శాఖ అధికారులు పూర్తి స్థాయి సాంకేతిక పరిశీలన చేశారు. నీటి తరలింపుకు అవసరమైన స్థల సర్వే, అవసరమయ్యే పరికరాల జాబితా, నిర్మాణానికి సంబంధించిన ఇంజినీరింగ్ అవసరాలు, మొత్తం ప్రాజెక్ట్‌కు అవసరమయ్యే అంచనా వ్యయంపై పూర్తి నివేదికను పది రోజుల్లో సమర్పిస్తామని అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలోని రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించడానికి, మంత్రి సత్యకుమార్ యాదవ్ అత్యంత చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నారు. ఆయన ఆదేశాల ప్రకారం వరుసగా మూడు విడతలుగా పరిశీలనలు జరిపాం. అనగా ఈ నెలలోనే 4వ తేదీ, 25వ తేదీ మరియు 26తేదీలలో వరుసగా మూడుసార్లు పరిశీలనలు చేపట్టడం జరిగింది, రైతుల సాగునీటి పట్ల మంత్రి సత్య కుమార్ యాదవ్ చూపుతున్న అగ్రహస్సానుభూతికి నిదర్శనం. రైతులకు ఈ సీజన్‌లోనే నీరు అందేలా ప్రభుత్వం చర్యలు వేగవంతం చేస్తోంది. ఈ ప్రాజెక్టు ధర్మవరం రైతుల భవిష్యత్తును మార్చగల సామర్థ్యం కలిగి ఉంది, అని తెలిపారు. రైతుల సమస్యే మంత్రి సత్య కుమార్ యాదవ్ మొదటి ప్రాధాన్యత. సాగునీటి కోసం ఎదురుచూస్తున్న ధర్మవరం రైతులకు త్వరలోనే శుభవార్త అందుతుంది. నీటిని అందించడానికి ప్రభుత్వ స్థాయిలో నిర్ణయాలు త్వరితగతిన తీసుకుంటాం అని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ అమల్లోకి వస్తే ధర్మవరం నియోజకవర్గంలో ఉన్న 30 నుండి 40 చెరువులకు వన్ టీఎంసీ నీటిని అందించే అవకాశం ఉంది. ఈ నీరు అందుబాటులోకి వస్తే తాడిమర్రి, బత్తలపల్లి, ధర్మవరం రూరల్ మండలాల వేలాది మంది రైతులకు ఈ సీజన్‌లోనే సాగు నీరు లభిస్తుంది. ప్రస్తుతం ఉన్న పంట సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని ఇదే సీజన్‌లో నీటిని అందించాలనే దృఢ సంకల్పంతో మంత్రి సత్యకుమార్ యాదవ్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారని హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు డి.ఈ. వెంకటనారాయణ, జే.ఈ. ఆనంద్ బాబు, బీజేపీ బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, పోతుకుంట రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న మండల ఇన్చార్జ్ తహసిల్దార్



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** శ్రీ భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలలో టీమ్ ఎయిర్పోర్ట్ ఇంచార్జి గా నల్లమాడ ఇంచార్జి తహసీల్దార్ కె. మనోజ్ కుమార్ రెడ్డి విధులు నిర్వహించారు. దేశ విదేశాల నుంచి వచ్చిన వివిఐపిలు, ముఖ్య అతిథులకు ఆహ్వానంతో పాటు వారికి విశిష్ట సేవలు అందించి జిల్లా రెవెన్యూ శాఖకు గౌరవం తెచ్చిన ఇంచార్జ్ తాసిల్దార్ కు మంగళవారం జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ బాబు ల ప్రశంసా పత్రం, జ్ఞాపిక ను అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పాల్గొన్నారు.

## సర్పంచ్, ఉప సర్పంచ్లకు శిక్షణ కార్యక్రమం



**నల్లమాడ, మేజర్ న్యూస్:** మండల ప్రజా పరిషత్తు కార్యాలయం సమావేశ భవనంలో సర్పంచ్ ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే శిక్షణలో మొదటిరోజు శుభ్రత, పచ్చదనం పై మంగళవారంశిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి. శ్రీనివాసులు, పరిపాలన అధికారి జి. శ్రీనివాసరెడ్డి, మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పచ్చదనంపై శిక్షణ కార్యక్రమం



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయం నందు గ్రామ పంచాయతీ సర్పంచులకు, ఉప సర్పంచులకు, కార్యదర్శులకు సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో భాగంగా థీమ్ 5 శుభ్రమైన పచ్చదనం కలిగిన గ్రామముపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతి గ్రామ పంచాయతీలోనూ గ్రామసర్పంచ్, గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో పచ్చదనము, పరిశుభ్రత కార్యక్రమాలు ఏ విధంగా నిర్వహించన్న దానిపై శిక్షణ ఇవ్వడం జరిగింది. సమావేశంలో మండల ఎంపీపీ రాము, మండల అభి వృద్ధి అధికారి ఆర్.పార్థసారథి, గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు. గ్రామాలలో పరిశుభ్రత కార్యక్రమాలు, చెత్త నుండి సంపద తయారీ, కేంద్రాల నిర్వహణ, పచ్చదనం మొక్కల పెంపకం పై అవగాహన కల్పించారు.



### చేతికి అందేలా వేలాడుతున్న విద్యుత్ వైర్లు

**గుడిబండ మేజర్ న్యూస్:-** చిగతుర్పి గ్రామంలో తారే గౌడ్ అనే రైతు పొలంలో 11 కెవి విద్యుత్ వైర్లు మనుషులకు తగిలేలా వేలాడుతున్నాయి ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో చెప్పలేము కాని .విద్యుత్ శాఖ అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని రైతు తారే గౌడ్ హనుమంతి ధనుంజయ మంజునాథ్ తెలియజేశారు.

## 10వ రోజు అయ్యప్ప భక్తులకు అన్నదానం బిక్ష



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి సమీపంలో ఎం. కొత్తపల్లి బండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి సన్నిధానంలో 10వ రోజు మంగళవారం బాబాసాహెబ్ పల్లికి చెందిన శేష స్వామి కుటుంబ సభ్యులతో కలిసి 515 మంది అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదానం బిక్ష ఏర్పాటు చేశారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురు స్వామి తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదానం కార్యక్రమం అవకాశం కల్పించిన ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామికి దాత శేష స్వామి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## సర్పంచ్, ఉప సర్పంచ్లకు శిక్షణా కార్యక్రమం



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండలంలో 9 గ్రామ పంచాయతీల కార్యదర్శులు, సర్పంచ్, ఉపసర్పంచులకు, వార్డు నెంబర్లకు మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు శిక్షణ ఇచ్చారు. ఈఓ ఆర్డి రాజశేఖర్ మాట్లా డుతూ గ్రామాల్లో వేస్ట్ చెత్త వేస్ట్ చేయకుండా గ్రామాల్లోనే ఊరు బయట నిలువ చేసి చెత్తను ఎస్ డబ్ల్యు ఎం సాలిడ్ ఎల్ డబ్ల్యు ఎం లిక్విడ్ ప్లాస్టిక్ వేస్ట్ ప్లాస్టిక్ మేనేజ్మెంట్ తయారుచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎంపీడీవో మునెప్ప, ఏవో మల్లికార్జున్ రెడ్డి, సెక్రటరీ సునియ, శ్రీకాంత్, చంద్రారెడ్డి, భాస్కర్ ,మమత, సర్పంచ్ షబ్బీర్, ఆదినారాయణ, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్ లు పాల్గొన్నారు.

## మడకశిరను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడం హర్షించ దగ్గ విషయం

### - మండల కన్వీనర్ కళ్ళు మరి నాగరాజు



**మడకశిర మేజర్ న్యూస్:** మడకశిరను రెవెన్యూ డివిజన్ గా ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు నియోజకవర్గ ప్రజల తరపున మండల కన్వీనర్ కళ్ళు మరి నాగరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మడకశిరను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు కు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదు తెలపడం పట్ల నియోజకవర్గం ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడానికి అహర్నిశలు కృషి చేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆలయ నిర్మాణానికి సర్పంచ్ కాంతమ్మ దంపతుల సహాయం

### - ఇచ్చిన హామీని నిలుపుకున్న సర్పంచ్
### - ధన్యవాదాలు తెలియజేసిన గ్రామస్తులు



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండలంలోని గేమేనాయక్ తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ మూడే కాంతమ్మ, ఆమె భర్త తెలుగుదేశం పార్టీ నాయకుడు ఉత్తన్న నాయక్ ఆలయ నిర్మాణానికి సహాయం చేస్తామని పేర్కొని ఆ మాటను నిలుపు కోవడం జరిగింది. 2021 సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు శ్రీ మారెమ్మ దేవాలయం, సేవాలాల్ మహారాజ్ ఆలయాల స్లాబ్ కు అవసరమైన ఇనుప కమ్మీలు పెద్ద మొత్తంలో అందజేశారు. గ్రామంలోని ఆలయాల అభివృద్ధికి నిరంతరం తోడ్పాటు అందిస్తున్న కాంతమ్మ, ఉత్తన్న నాయక్‌ల సహకారం మరువలేనిదని గ్రామస్తులు కొనియాడారు. గ్రామ అభివృద్ధి పట్ల నిజాయతీతో ఉన్న నాయకత్వం ఇదేనని వారు ప్రశంసించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాంతమ్మ మాట్లాడుతూ వైసీపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ తెలుగుదేశం పార్టీపై మక్కువ, మాపై గ్రామస్తులు విశ్వాసం ఉంచి సర్పంచ్‌గా తనను గెలిపించారు. వారి విశ్వాసానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను. గ్రామ అభివృద్ధి కోసం నా శక్తి మేరకు కృషి చేస్తానని తెలిపారు.ఆలయాల అభివృద్ధికి మరింత సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఉత్తన్న నాయక్ తెలిపారు. గ్రామ అభివృద్ధి పనులు నిరంతరంగా కొనసాగాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలు సర్పంచ్ దంపతుల సేవాభావాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నాయక్, మునిస్వామినాయక్, మహేష్ నాయక్, రామమూర్తి నాయక్, జగినేనాయక్, రాజు నాయక్, నిర్మలమ్మలతోపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత మీకోసం



**గుడిబండ మేజర్ న్యూస్:** అన్నదాత మీకోసం కార్యక్రమం లో భాగంగా ఈరోజు గుడిబండ మండలంలో గుడిబండ గ్రామంలో నిర్వహించడం జరిగింది. వ్యవసాయశాఖ మరియు అనుబంధ శాఖల పథకముల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీర నరేష్, మండల కన్వీనర్ లక్ష్మీ నరసింహప్ప గారు, సింగిల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప గారు, లాయర్ శివప్ప గారు, క్లస్టర్ ఇంచార్జ్ చిత్రశేఖర్ గారు, రైతు సేవా కేంద్రం అధికారి సృజన్, జానీ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా అంతర్జాతీయ మహిళ హింస నిర్మూలన దినోత్సవం

**- సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని సీనియర్ సివిల్ కోర్టులో, సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మహిళలపై హింస నిర్మూలనకు అంతర్జాతీయ దినోత్సవం కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న హింస వేధింపులు, విషయములో అనేక చట్టాలు ఉన్నాయని తద్వారా నేరం చేసిన వారు ఖచ్చితంగా శిక్షింపబడుదురు అని తెలిపారు. ప్రతి సంవత్సరం నవంబర్ 25న అంతర్జాతీయ మహిళలపై హింస నిర్మూలన దినోత్సవం జరుపుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ అమరావతి ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ దినోత్సవం లక్ష్యం మహిళలపై హింస అనేది మానవ హక్కుల ఉల్లంఘన అని అందరికీ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మహిళలు బాలికలపై జరిగే దాడులు లైంగిక వేధింపులు ఇంట్లో తదుపరి బయట జరుగుతున్న ప్రతి హింస చర్యను నివారించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జ్ హరీష్, న్యాయవాదులు బాలసుందరి, సుమలతతో పాటు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# హంద్రీ నీవా ద్వారా నీటి సమస్యకు పరిష్కారం చూపుతాం

**రైతు సమస్యల పరిష్కారం చేయడమే ప్రభుత్వము లక్ష్యం**
**మీ కోసం రైతన్న సమావేశంలో మహేష్ చౌదరి**



ధర్మవరం రూరల్. మేజర్ న్యూస్ ధర్మవరం నియోజకవర్గంలో ధర్మవరం, బత్తలపల్లి తాడిమర్రి రైతులకు నీటి సరఫరా అందించే శాశ్వత పరిష్కారం కోసం ధర్మవరం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ హెచ్ ఎన్ ఎస్ అధికారులు, పీఏబీఆర్ అధికారులతో రైతులతో కలిసి పలు దఫాలుగా సమావేశం నిర్వహించారని నేడు అతి త్వరలో కార్యరూపం దాల్చబోతుందని ధర్మవరం నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పోతుకుంట గ్రామపంచాయతీలో మీకోసం రైతన్న కార్యక్రమంలో వ్యవసాయ అధికారులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హంద్రీనీవా కాలవ ద్వారా నీటిని పీఏబీఆర్ కెనాల్ కు అనుసంధానం చేయడం వల్ల ధర్మవరం నియోజకవర్గం లోని ధర్మవరం రూరల్ బత్తలపల్లి తాడిమర్రి మండలంలో చెరువులకు నీటిని నింపేందుకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు . గత ప్రభుత్వంలో రైతులను నిర్లక్ష్యం చేశారని కానీ నేడు ప్రతి రైతుకు అండగా ఉండేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో రైతులకు పెట్టుబడి నిధి కింద 14 వేల రూపాయలు మాత్రమే అందించే వారిని కానీ నేడు ఎన్ డి ఏ ప్రభుత్వంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిదికిందా 20000 రూపాయలను ప్రతి రైతుకు అందిస్తున్నామని అన్నారు ఇప్పటికే రెండు విడతలగా అర్హులైన వారికి ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు 100% సబ్సిడీ తో డ్రిప్పు మిగిలిన రైతులకు 90%తో డ్రిప్పులను అందజేశామన్నారు. ఆధునిక సాగు పద్ధతిలో అవగాహన కల్పిస్తూ సకాలంలో పంట సంరక్షణ చర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలోఏడీ లక్ష్మనాయక్, ఏవో ముస్తఫా సచివాలయ సిబ్బంది, టిడిపి నేతలు గొట్లూరు శ్రీనివాసులు మేకల రామాంజనేయులు, విజయ సారధి, పోతుకుంట రవి, తెలుగు మహిళా వెంకట లక్ష్మమ్మ,విజయ్ చౌదరి, కొండారెడ్డి, చిట్రా రమేష్, జంగం నరసింహులు, మల్లెనిపల్లి చంద్ర, భాస్కర్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# నైతిక విలువలతో కూడిన విద్యతో బంగారు భవిష్యత్తు

**- మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ నారాయణమూర్తి**




ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : నైతిక విలువలతో కూడిన విద్య భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ నారాయణమూర్తి, అధ్యక్షులు జగ్గా వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని కొత్తపేటలో గల మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్య అన్న అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వివిధ పోటీ అంశాల్లో పాల్గొన్నప్పుడే మంచి విలువలతో కూడిన విద్య లభిస్తుందని తెలిపారు. ఈ వ్యాసరచన పోటీలో 8వ, 9వ తరగతి విద్యార్థులు పాల్గొనగా అందులో ప్రతిభ ఘనపరిచిన వారిలో ఏం నాగప్రనీత, పి కళ్యాణి, ద్వితీయ కె ఉషశ్రీ తృతీయ బహుమతులను గెలుచుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు మానవతా సంస్థ వారు సర్టిఫికెట్ జ్ఞాపికలతో సత్కరించారు. అనంతరం నైతిక విలువలతో కూడిన విద్య గూర్చి పాఠశాల హెడ్మాస్టర్ రాంప్రసాద్ వివరించారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ ఉపాధ్యక్షులు మంజునాథ్, డైరెక్టర్ రామకృష్ణ, మనోహర్ గుప్తా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా నియంత్రణకు ప్రజలు సహకరించాలి : డాక్టర్ హరిత

**మరువపల్లి లో సీజనల్ వ్యాధులపై వైద్య బృందం విస్తృత అవగాహన**



తాడిమర్రి మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగా, స్థానిక వైద్యాధికారి డాక్టర్ హరిత ఆధ్వర్యంలో మరువపల్లి గ్రామంలో మంగళవారం విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్–యూనిట్ ఆఫీసర్ జయరాం నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలకు పలు సూచనలు చేశారు. జయరాం నాయక్ మాట్లాడుతూ, వర్షాకాలంలో దోమలు, నీటి ద్వారా వచ్చే వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువని, వీటిని నివారించడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్య . అన్నారు. దోమల బారిన పడకుండా రాత్రిపూట తప్పనిసరిగా దోమతెరలు వాడాలని, తద్వారా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరిత మాట్లాడుతూ, ఏదైనా అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని, నిర్లక్ష్యం చేయరాదని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రాం కుమార్, హెల్త్ అసిస్టెంట్ హర్షవర్ధన్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పావని, ఏఎన్ఎం చెంద్రావతి మరియు స్థానిక ఆశా కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా మరువపల్లి గ్రామంలో సీజనల్ వ్యాధులపై ప్రజల్లో మెరుగైన అవగాహన కలిగిందని వైద్యాధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## మద్దిలేటికి టీడీపీ నేతలు పరామర్శ



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ మాజీ ఎంపీపీ టీడీపీ సీనియర్ నాయకులు సాకే మద్దిలేటి ఇటీవల మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ నియోజకవర్గ క్లస్టర్ ఇన్చార్జి మహేష్ చౌదరి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులు, సొసైటీ సంఘం అధ్యక్షుడు మేకల రామాంజనేయులు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి విజయ్ సారథి, తెలుగు యువత విజయ్ చౌదరి, అమర సుధాకర్,పోతులనాగేపల్లిఅదెప్ప, మల్లెనిపల్లి చంద్ర, తెలుగు యువత చిరంజీవి, అమరేంద్ర, చిన్నూరు కుళ్ళయప్ప, తదితరులు ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి పై యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## పెయింటింగ్ డబ్బా పేలి ఇద్దరికి తీవ్రగాయాలు



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ బొమ్మలకు వేసే పెయింటింగ్ డబ్బా పేలి ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. పట్టణంలోని షిరిడిసాయిబాబా ఆలయం సమీపంలో రోడ్డు పక్కన బొమ్మల తయారీకొట్టు వద్ద మంగళవారం బొమ్మల తయారీలో వాడే పెయింటింగ్ డబ్బా పేలి ఒడిశా రాష్ట్రానికి చెందిన కమలేష్, అశోక్ కుమార్లకు తీవ్ర గాయాలయ్యాయి. బొమ్మల తయారీలో వాడే పెయింటింగ్ డబ్బాను చెత్త దిబ్బలో పడేశారు. ఇది తెలియని బొమ్మలు తయారు చేసే యువకులు చెత్తకు నిప్పు పెట్టడంతో చెత్తలో ఉన్న డబ్బా ఒక్కసారిగా పేలింది. ఈ ప్రమాదంలో కమలేష్ చేయి పూర్తిగా చిద్రమై వేళ్లు తెగిపోవడంతోపాటు కళ్లకు గాయాలయ్యాయి. అశోక్ కుమార్ కి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వన్ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పాఠశాల బస్సులను తనిఖీ చేసిన ఆర్టీవో రాణి




రామగిరి మేజర్ న్యూస్: రామగిరి మండల కేంద్రంలో ఉన్న శ్రీ షిరిడి సాయి విద్యానికేతన్ పాఠశాలను ధర్మవరం ఆర్టీవో అయినటువంటి రాణి మంగళవారం పాఠశాలకు సంబంధించి బస్సులను తనిఖీ చేయడం జరిగింది. వాటికి సంబంధించిన ఎఫ్సీ, ఇన్సూరెన్స్, టాక్సీ, డ్రైవింగ్ లైసెన్స్ బస్సు కు సంబంధించి సిగ్నల్ లైట్స్ హారను తదితర వాటిని చెక్ చేయడం జరిగింది. తదనంతరం ఆర్టీవో రాణి మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు డ్రైవర్లు సెల్ ఫోన్ వినియోగించరాదని, ట్రాఫిక్ సిగ్నల్స్ ను పాటించాలని, భద్రత గురించి అనేక రకాల సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శిరిడి సాయి విద్యానికేతన్ అధినేత ముత్యాలప్ప పాల్గొన్నారు.

## ప్రైవేట్ కంపెనీ భూ ఆక్రమణ

**మా భూములు మాకివ్వండి:రైతులు**



చెన్నై కొత్తపల్లి: మేజర్ న్యూస్ మండలంలోని న్యామద్దల గ్రామం వద్దగల స్టమ్ సులే కంపెనీ తమ భూములను అన్యాయంగా ఆక్రమించుకుందని ఆరోపిస్తూ, బాధిత రైతులు నేడు కంపెనీ గేటు ముందు తీవ్ర నిరసన చేపట్టారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, సీపీఐ కన్వీనర్ ముత్యాల ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా ధర్నా నిర్వహించారు.నిరసనలో పాల్గొన్న రైతులు తమ భూముల వివరాలను వెల్లడించారు. నితీష్ కుమార్, ఎర్రమ్మ, ఉమేశ్వరి వంటి రైతులు తమకు సర్వేనెంబర్ 177/1లో వరుసగా 16 సెంట్లు, 15 సెంట్లు, 15 సెంట్లు భూమి ఉందని వాపోయారు.మరో రైతు హనుమే నాయక్ మాట్లాడుతూ, తనకు సర్వేనెంబర్ 177/1 లో ఒక ఎకరం, మరియు 192 లో 30 సెంట్లు , మరో రైతు అహోబిలప్పకు 192లో 35 సెంట్లు ఉన్నట్లు తెలిపారు. తమ భూమిని తిరిగి సర్వే చేయించడానికి కంపెనీ యాజమాన్యం అనుమతించడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కంపెనీ ఆక్రమణలకు పాల్పడుతోందనే ఆరోపణలకు బలం చేకూర్చుతోంది.

రైతుల ఆందోళనకు తెదేపా నాయకులు మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి ,మాజీ ఎంపీపీ అంటే అమరేంద్ర మద్దతు పలికారు. ధర్నా స్థలానికి చేరుకున్న వారు రైతులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. కంపెనీ వ్యవహారాల వల్ల నష్టపోయిన రైతులు ఎవరైనా ఉంటే, వారి అందరిని ఎమ్మెల్యే కి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని తెదేపా నాయకులు తెలిపారు..రైతులు తమ డిమాండ్లను పరిష్కరించేవరకు, మరియు న్యాయం జరిగేవరకు ఆందోళన కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ భూ వివాదంపై కంపెనీ యాజమాన్యం నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

# మంత్రి ఆదేశాలతో నెరవేరిన గ్రామస్తుల చిరకాల వాంఛ

## సిరగారిపల్లికి నూతన బస్సు సర్వీస్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** గ్రామ ప్రజల ప్రయాణ సౌకర్యార్థం ఒక బస్ సర్వీసు ఏర్పాటు చేయాలన్న తమ చిరకాల వాంఛ రాష్ట్ర వైద్య విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాలతో నెరవేరడంపై మండల పరిధిలోని సిరగారిపల్లికి చెందిన గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని మారుమూల గ్రామ మైన సిరిగారిపల్లె లో సుమారు 600 జనాభా నివసిస్తున్నారు. నేటి ఆధునిక సమాజంలో సైతం ప్రయాణ సౌకర్యార్థం బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యా, వైద్య , ఉద్యోగ, నిత్యావసరాల, నిమిత్తం రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తేవడంతో తక్షణమే స్పందించిన ఆయన కదిరి ప్రభుత్వ రవాణా శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో మంగళవారం నుండి కదిరి – మల్లేపల్లి సర్వీసును తమ గ్రామంలోకి వచ్చేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ బస్సు సౌకర్యం వలన విద్యార్థులు ఉద్యోగు లు వృద్ధులు, మహి ళలు, రవాణా కు సౌలభ్యంగాను, సురక్షితం గా ను ఉంటుందని తెలిపారు. దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న తమ చిరకాల వాంఛను నెరవేర్చిన సత్య కుమార్ యాదవ్



కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ప్ర ప్రథమంగా రవాణా వ్యవస్థకు చెందిన బస్సు గ్రామంలోకి రాగానే గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు నిర్వహిం చారు. డ్రైవర్, కండక్టర్లను ఈ సందర్భంగా వారు సన్మానించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవీంద్ర, ఐ టీడీపీ మండల అధ్యక్షుడు మీసాల రాజు, ఏకాశి రాజా, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక కార్యక్రమం

**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో మంగళవారం ఏపీఎం భారతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఏపిఎం భారతి మాట్లాడుతూ అమ్మ జాతికి రక్షణగా నిలబడి స్వేచ్ఛగా ఎగర నివ్వడమే, జన్మనిచ్చిన తల్లికి నువ్వు తీర్చుకునే రుణం అని హింస ప్రతి రూపంలో తప్పు మేము హింసకు వ్యతిరేకంగా గళం వినిపిస్తాం, వారి హక్కుల కోసం నిలబడతాం. స్త్రీ హింస అనేది మహి ళలకు సమస్య మాత్రమే కాదు కానీ ఇది సామాజిక సమస్య అన్నారు. ఈ సమాజంలోని మహి ళలకు మద్దతుగా నిలుస్తామని తెలిపారు. మహిళలు వారి హక్కు పొందేం దుకు మేము సహా యంగా ఉంటామని ఏపిఎం భారతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డీవో మునెప్ప, ఈ ఓ ఆర్ డి రాజశేఖర్, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ బుక్కే కాలేనాయక్, మహిళలు, సీసీ రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి.. ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

### కదిరి సాని దేవేంద్ర గౌడ్, రాయల్ సతీష్ చౌదరి

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వమని బీసీ మండల అధ్యక్షులు కదిరి సాని దేవేందర్ గౌడ్, యువ నాయకులు సతీష్ చౌదరి లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఓరువాయి గ్రామంలో మండల వ్యవసాయ అధికారిని లక్ష్మీ ప్రియ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్నమీకోసం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల బిసి అధ్యక్షుడు టిడిపి సీనియర్ నాయకులు కదిరి సానీ దేవేందర్ గౌడ్, సతీష్ చౌదరి పాల్గొన్నారు. ప్రభుత్వం నుండి అందిన అన్నదాత సుఖీభవ రైతులను కలిసి రైతన్న సేవలో ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతన్నలకు పెట్టుబడి సాయం కింద అన్న దాత సుఖీభవ కార్యక్రమం ద్వారా ఇప్పటికీ రెండుసార్లు ఇచ్చిన హామీ మేరకు రైతన్నల ఖాతాలో జమ చేయడం



జరిగిందన్నారు. కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ నియోజకవర్గం లో రైతన్నలకు అండగా నిలబడి అభివృద్ధిలో ఎనలేని కృషి చేస్తున్నారని, వారికి ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు. ఉద్యాన పంటలకు ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని రైతులకు సూక్ష్మ సేద్య పరికరాలు సబ్సిడీతో అందిస్తున్న వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్ రెడ్డి, వ్యవసాయ సిబ్బంది యుగంధర్, జయ చంద్రారెడ్డి, వీఆర్వో నిర్మల, గ్రామస్తులు రైతన్నలు సిబ్బంది పాల్గొన్నారు.

## నాగరాజు కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన టిడిపి నాయకులు

**చిలమత్తూరు, మేజర్ న్యూస్:** చిలమత్తూరు మండలానికి చెందిన టి.నాగరాజు ఇటీవల మృతి చెందారు. ఈ మేరకు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు మంగళవారం టీడీపీ



మండల కన్వీనర్ శ్రీనివాసులు, సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆపై ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. రానున్న రోజుల్లో కుటుంబానికి అండగా ఉంటామని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చిలమత్తూరు పంచాయతీ కన్వీనర్ భాస్కర్, సుకన్య, వెంకటేష్, పాలేపల్లె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ఐటీడీపీ అధ్యక్షులుగా మీసాలరాజు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ముదిగుబ్బ మండల ఐటీడీపీ కమిటీ అధ్యక్షుడిగా మండల పరిధిలోని సిరిగారిపల్లి కి చెందిన మీసాల రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో



నూతన కమిటీల ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఐటిడిపి మండల అధ్యక్షులుగా మీసాల రాజు, ఉపాధ్యక్షుడిగా తిరుమలేష్, బాబ్జాన్, ప్రధాన కార్యదర్శిగా గురు ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మీసాల రాజు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచిన పార్టీ పెద్దల ఆశీర్వాదంతో ప్రజలకు ప్రభుత్వం మంజూరు చేసే సంక్షేమ అభివృద్ధి పథకాలు, పార్టీ కార్యక్రమాలు చేరువ చేయడానికి కృషిచేస్తామన్నారు.

## గలిబిపల్లిలో పర్యటించిన ఎమ్మెల్యే పిఏ

**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల పరిధిలోగల గలిబిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పి ఏ శ్రీనివాసరావు పర్యటించారు ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రజలతో, రైతులతో మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఏం చేస్తుంది , రాబోయే ఐదేళ్లలో ఏం చేస్తుందని వివరించారు , అదేవిధంగా రైతులకు అందిస్తున్న పథకాలను వివరించడం జరిగింది



ప్రతి రైతు ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ పథకంలో నమోదు చేసుకోవాలని నమోదు చేసుకున్న తర్వాతనే ప్రభుత్వ పథకాలు అందుతాయని అగ్రికల్చర్ అధికారులు రైతులకు వివరించారు , ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ దేవనహళ్లి ఆనంద్, కన్వీనర్ లు అభిలాష్, బాలాజీ,నాయకులు మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ ,గలిబిపల్లి శివశంకర్, హిందూపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వత్ రెడ్డి, సిటీ ఆంజనేయులు, ప్రభాకర్ రెడ్డి, షేక్షావలి, అంజి , గోవిందు, డిష్ మంజు, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సమస్య పరిష్కరించిన కార్యదర్శి

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో కే. పూలకుంట రోడ్డు లో తాగునీటి పైపు పగిలి రోడ్లు నీరు వృధాగా పోతుండడంతో సమస్య ను స్థానిక సర్పంచ్ పంచరత్నమ్మ దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచ్



వెంటనే స్పందిస్తూ సమస్య పరిష్కరించాలని కార్యదర్శి నరేష్ కుమార్ ని ఆదేశించారు. ఆదేశానుసారం పంచాయతీ కార్యదర్శి నరేష్ కుమార్ సమస్య ఉన్న ప్రదేశాన్ని పరిశీలించి వాటిని వెంటనే పరిష్కరించారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన సర్పంచ్ పంచరత్నమ్మకు, కార్యదర్శి నరేష్ కుమార్ కు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పంచాయతీ పరిధిలో సమస్యలు పరిష్కరించడమే తమ ప్రథమ కర్తవ్యమని సర్పంచ్ తెలిపారు.

## బిజెపి మండల అధ్యక్షులుగా శ్రీనివాసులు ఎన్నిక

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ సూచనల మేరకు మండల మాజీ అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం మండల బిజెపి నాయకులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో చిలమత్తూరు మండల



అధ్యక్షుడు ఎంపికకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి తలమర్ల హరికృష్ణ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ కోసం గత 25 సంవత్సరాలుగా వివిధ బాధ్యతలు నిర్వహించిన మండలంలోని సామలపల్లి గ్రామానికి చెందిన బి. శ్రీనివాసులను బిజెపి మండల అధ్యక్షుడిగా వారు ఎంపిక చేశారు. బి. శ్రీనివాసులు మండలంలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని గుర్తించి ఆయనను మండల అధ్యక్షుడిగా ఎంపిక చేయడం జరిగింది. తన ఎంపికకు సహకరించిన బిజెపి జిల్లా అధ్యక్షుడితో పాటు రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు, మండల పార్టీ శ్రేణులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు బి. శ్రీనివాసులును నాయకులు పూలమాలలు వేసి, దృశ్యాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాజులపల్లిలో రైతన్నా మీకోసం అవగాహన సదస్సు

**అమడగూరు, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని గాజులపల్లి గ్రామంలో టిడిపి నాయకులు గుర్రంకొండ తిరుపాల్ ఆధ్వర్యంలో రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి రైతు ఇంటికి వెళ్లి రైతన్న మీకోసం లెటర్ ఇచ్చి అన్నదాత సుఖీభవ డబ్బులు పడిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రైతులకు గతవారం ముందు అగ్రికల్చర్ ఆఫీసులో ఉలవలు సబ్సిడీ ఇచ్చిన కారణంగా పంట పెట్టుకునేందుకు రైతు భరోసా డబ్బులు ఎంతో ఉపయోగపడతాయని, రైతుకు పొలాలు దుక్కులు దున్నుకొని, ఉలవలు సాగు చేసుకోవాలని అవగాహన కల్పించారు. రైతులు స్పందిస్తూ అన్నదాత సుఖీభవ డబ్బులు ఖాతాలో జమ అయ్యాయని,చాలా సంతోషంగా ఉందని తెలియజేశారని ఆయన పేర్కొన్నారు. ఈ




కార్యక్రమంలో బూతు కన్వీనర్ మంజుల, కో కన్వీనర్ బాలకృష్ణ, కార్యదర్శి రంగప్ప, అగ్రికల్చర్ అసిస్టెంట్ శిరీష, ఎఫ్ఎమ్టిలు అరుణ, శ్రావణి పాల్గొన్నారు.

# పంచసూత్రాలతో అన్నదాతలను ఆదుకుంటాం

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**
**అనుమతులు రాగానే రిజర్వాయర్ నిర్మాణం**
**గుడిపల్లి రిజర్వాయర్ తో గోరంట్లకు సాగు, తాగునీరు**
**జగన్‌వి చిల్లర రాజకీయాలు - మంత్రి సవిత**
**గుమ్మయ్యగారి పల్లిలో "రైతన్నా మీ కోసం"**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పంచ సూత్రాలు ద్వారా అన్నదాతలను ఆదుకుంటామని మంత్రి సవితమ్మ అన్నారు పంచాయితీ పరిధిలో లోని గుమ్మయ్యగారి రైతన్న మీకోసం కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నదాతలకు మేలు కలిగేలా రైతన్నా మీకోసం కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నీటిభద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే పంచసూత్రాల విధానాలపై రైతులకు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించనున్నామన్నారు. ఇటీవలే అన్నదాత సుఖీభవ పథకం కింద రెండో విడత నిధులు మంజూరు చేశామన్నారు. 46.85 లక్షల మంది రైతులకు రెండు విడతల్లో రూ.3,135 కోట్లు జమ చేశామన్నారు. ఇప్పుడు రైతన్నా మీకోసం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.

**గుడిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి కృషి :** గోరంట్లకు సాగు, తాగునీరు అందించడానికి గుడిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ రిజర్వాయర్ నిర్మాణంపై ఇప్పటికే సీఎం చంద్రబాబు



దృష్టికి తీసుకెళ్లామని, ప్రతిపాదనలు సైతం పంపామని వెల్లడించారు. అనుమతులు రాగానే, ఈ రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేయనున్నామన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కుడి కాలువ ద్వారా గుడిపల్లి రిజర్వాయర్ కు నీరు తీసుకొచ్చి చిలమత్తురు, గోరంట్లకు నీరందిస్తామన్నారు. గోరంట్ల మండలానికి కొత్తగా రెండు విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.

**జగన్‌వి చిల్లర రాజకీయాలు :** జగన్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. సమయం, సందర్భం లేకుండా, జగన్ రెడ్డి ఎక్కడికి వెళ్లినా రపా...రపా...అంటూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఉన్న 11 సీట్లు వచ్చే ఎన్నికల్లో కోల్పోవడం ఖాయమని మంత్రి సవిత జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మారుతీ, యంపిడిఓ శాంతి బాయి, మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, సర్పంచ్ సరోజనగేనాయక్, జిల్లా కార్యదర్శి నరసింహప్ప, మాజీ సర్పంచ్ నరేష్, నిమ్మల శ్రీధర్, మాజీ యంపిపి విద్యాధరణి, ఉమర్ ఖాన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, ఉత్తమ రెడ్డి, మహమ్మద్, రూషబాదేవుడు, వెంకటరెడ్డి, చంద్ భాష, అజుముత్నుల్లా, గిరి, స్థానిక టిడిపి నాయకులు, కూటమి నాయకులు, ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

# కార్మికులకు ఊరటగా లేబర్ కమిషన్ నిర్ణయం

అనంతపురం, మేజర్ న్యూస్,నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నూతన కాంట్రాక్టర్ కార్మికులపై చేస్తున్న దౌర్జన్యం ఒత్తిడి పై మంగళవారం డీసీఎల్ ఆఫ్ లేబర్ కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు మద్దతుగా ఆయన తన నిర్ణయాన్ని వినిపించారు. ఈ అంశానికి సంబంధించి ప్రస్తుతం కొనసాగుతున్న కార్మికులను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. తదుపరి విచారణకు డిసెంబర్ ఒకటవ తేదీన సదరు కాంట్రాక్టర్ తో పాటు ఇతర సభ్యులు కూడా హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కార్మికులు సూపర్వైజర్లు చేస్తున్న వ్యవహారంపై ప్రస్తుతం ఊరట లభించిందని కార్మికులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ లేబర్ కమిషన్ తీసుకున్న నిర్ణయం కార్మికుల విజయం అని వారు తెలియజేశారు. ప్రభుత్వ సరోజన ఆసుపత్రి పరిధిలో 15 ఏళ్ల నుంచి పనిచేస్తున్న కార్మికులను కాదని ఇష్టానుసారంగా వ్యవహరించిన కాంట్రాక్టర్ కు లేబర్ కమిషన్ ఇచ్చిన



నిర్ణయం ఎంతో ఊరట కనిపించిందని తెలిపారు. ఈ సందర్భంగా డిసిఎల్ కు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# మా పనులకు మీ ఫోటోలా?

**ఒక్క రూపాయి నిధులు తేకున్నా పదే పదే అవే అపద్దాలు**
**మభ్యపెట్టే మాటలు పక్కన పెట్టి వాస్తవాలు మాట్లాడు**
**ఎమ్మెల్యే దగ్గుపాటి తీరుపై మేయర్ మహమ్మద్ వసీం విమర్శలు**



అనంతపురం, మేజర్ న్యూస్ అనంతపురం నగర అభిరుద్ధికి ఒక్క రూపాయి నిధులు తీసుకురాకున్నా మా పాలక వర్గం నిధులతో చేపట్టే పనులకు భూమిపూజ పేరిట మీ ఫోటోలు వేసుకోవడం ఏమిటని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను మేయర్ మహమ్మద్ వసీం ప్రశ్నించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో నగర మేయర్ మహమ్మద్ వసీం మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఏ కార్యక్రమంకు వెళ్లినా వైసీపీ ప్రభుత్వం లో నగరంలో అభిరుద్ధి జరగలేదని వైఎస్ఆర్సిపి నాయకులు మీద బురద జల్లడం, వైఎస్ఆర్సిపి హయాంలో అవినీతి జరిగిందని పదే పదే అవే అపద్దాలు చెపుతున్నారన్నారు. అవగాహన చేసుకుని మాట్లాడాలని అనేకసార్లు చెప్పినా పదేపదే అబద్ధాలు చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో నాటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కృషితో 50 డివిజన్ల పరిధిలో రూ.1045 కోట్లతో జరిగిన అభిరుద్ధి పనుల నివేదికలు కూడా అందించినా ఎమ్మెల్యే దగ్గుపాటి అవాస్తవాలు మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు.

**నా ఒక్క డివిజన్లోనే రూ. 2.40 కోట్లు అభివృద్ధి చేశా తెలుసా నీకు..**

మేయర్ డివిజన్ లో అభిరుద్ధిజరగలేదంటున్నారని నా 38వ డివిజన్ పరిధిలో రూ.2.40 కోట్ల పనులు జరగగాయని కనీసం తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. ప్రస్తుతం ఇంకా నేను ఆమోదించిన పనుల్లో టెండర్ పూర్తి అయి సంవత్సరం దాటినా రూ.1.46 కోట్ల పనులు ఉన్నాయని ఇంకా అవి ప్రారంభం కాలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమ పాలక వర్గం రూ.38.27 కోట్లతో 342 పనులను ఆమోదిస్తే మీ కార్యాలయం లో కమిట్మెంట్ అయితేనే పనులు చేయాలన్న బెదిరింపులతో ఇప్పటివరకు కేవలం రూ.9 కోట్లు పనులు మాత్రమే పూర్తి అయ్యాయని, అనేక పనులు టెండర్లు పూర్తి అయినా మీ కమిషన్ ల కండిషన్ ల వల్ల కాంట్రాక్టర్లు పనులు చేయలేని పరిస్థితి మీరు కల్పించారని ఆరోపించారు.. మీరు ప్రతిపాదించిన పనులు కూడా ప్రజల కోసం తాము ఆమోదిస్తుంటే మీరేమో అధికారులను మేయర్ చాంబర్కి పోకూడదని మేయర్ చెప్పిన పనులు చేయకూడదంటూ హుకుం జారీ చేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత 18 నెలల కాలంలో నగరపాలక ఆధ్వర్యంలో మేము ఆమోదించిన పనులు తప్ప మీరు ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గ్రాంటు, ఎంపీ ఫండ్స్ గాని స్పెషల్ గ్రాంటు గాని కనీసం ఒక రూపాయి తెచ్చారా సమాధానం చెప్పాలని నిలదీశారు. కేవలం మా పార్టీలో నుంచి మీ పార్టీలోకి చేరిన కొందరు కార్పొరేటర్లకు మీకు సహకరిస్తున్న కొంతమందకి మాత్రమే పనులు అప్పగించి పనులు చేయిస్తున్నారు. నగర పాలక సంస్థలో అవినీతి,మీ హయాంలో టౌన్ ప్లానింగ్ తోపాటు సీ బిల్లుల పేరిట దోపిడీ చేస్తున్నారని పత్రికలలో ప్రముఖంగా వస్తున్న వార్తలే నిదర్శనమన్నారు.ఇప్పటికైనా గాలి మాటలు, అవాస్తవాలు ,ప్రజలను మభ్యపెట్టే మాటలు మానుకుని చేతనైతే నగర అభిరుద్ధికి నిధులు తీసుకువచ్చి వాస్తవాలు మాట్లాడాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు రహంతుల్లా, ఇషాక్,కమల్ భూషణ్,శ్రీనివాసులు నాయకులు కుళ్ళాయి స్వామి,రామచంద్ర,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# లింగ వివక్ష నిర్మూలనకు జాతీయ ప్రచారం ప్రారంభం..

**జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**



పుట్టపర్తి. మేజర్ న్యూస్: -లింగ వివక్ష ఆధారిత వివక్షను నిర్మూలించడం, లింగ సమానత్వం పై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా దేశవ్యాప్తంగా 25 నుండి డిసెంబర్ 23 వరకు నిర్వహిస్తున్న జాతీయ ప్రచారం సోమవారం ప్రారంభమైంది.శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అధికారులతో కలిసి 'జెండర్ అవేర్నెస్ పోస్టర్ల ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూజిల్లా వ్యాప్తంగా ఈ ప్రచారాన్ని పంచాయతీ రాజ్ శాఖ, మహిళా %డ% శిశు సంక్షేమ శాఖ, జిల్లా విద్యాశాఖ, %ణ=ణూ% సంయుక్తంగా నిర్వహించాలని సూచించారు. సమాజంలో మహిళల స్థానం బలోపేతం చేయడం, వివక్షను తగ్గించడం, సమాన హక్కులు, సమాన అవకాశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.నెల రోజులపాటు ఈ జాతీయ ప్రచారాన్ని నాలుగు థీమ్ వారాలుగా విభజించినట్లు పేర్కొన్నారు. 1వ వారం: మహిళల ఆర్థిక పాత్రపై అవగాహన,స్వయం ఉపాధి, ఎస్ హెచ్ జి లు, నైపుణ్యాభివృద్ధి, చిన్న వ్యాపారాల్లో వృద్ధి,మహిళల ఆర్థిక స్వావలంబన కు సంబంధించిన ప్రభుత్వ పథకాల ప్రచారం. 2వ వారం: పురుషులు%-%మహిళలకు సమాన వనరులు,విద్య, ఆరోగ్యం, ఉద్యోగాలు, ఆస్తి, ప్రభుత్వ సేవల్లో సమాన అవకాశాలు,వనరుల పంపిణీ, అవకాశాల ప్రాప్తి లో వివక్ష నిర్మూలన,సమాన హక్కులపై చట్టాల అవగాహన,

3వ వారం: మహిళలు బాలికల భద్రత స్వేచ్ఛాయుత ప్రయాణం,భయరహిత వాతావరణం సృష్టించడం,పబ్లిక్ ప్రదేశాలు, రవాణా వ్యవస్థల్లో భద్రతా చర్యల బలోపేతం,ఈ పనులకు సామాజిక విలువ పెంపు,గృహపనుల్లో పురుషుల భాగస్వామ్యం పై ప్రచారం, చర్చలు, వర్క్ షాప్‌లు.

నిర్వహించాలని జేసి సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి నర్సయ్య, డీఈవో క్రిష్టప్ప, ఐసిడిఎస్ సీడీపీఓ గాయత్రి, డిఆర్డిఏ ఏపీఎం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మౌనగిరి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పరిటాల కుటుంబం

**-ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అర్చకులు, నిర్వాహకులు**
**-8వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు**
**- ఆంజనేయస్వామి కృపాకటాక్షాలు ప్రజలపై ఉండాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే సునీత**



రాప్తాడు మేజర్ న్యూస్ :మండల పరిధిలోని హంపాపురం సమీపంలో దక్షిణ భారత దేశంలోనే ఎత్తయిన (39అడుగులు) ఏకశిలా విగ్రహం రూపంలో కొలువై ఉన్న శ్రీ మౌనగిరి హనుమత్ క్షేత్రాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఆలయంలో మంగళవారం రోజు 8వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ కు నిర్వాహకులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరిటాల శ్రీరామ్ తో కలసి స్వామివారికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం అక్కడ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. అలాగే స్వామివారి ప్రసాదాన్ని ఎమ్మెల్యే సునీత ఇతర కుటుంబ సభ్యులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఏకశిలా ఆంజనేయ స్వామి విగ్రహం రాప్తాడు మండలంలో ఉండడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఇక్కడ ప్రజలపై స్వామివారి కృపాకటాక్షాలు ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం పై ఆమె నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రజనీ ట్రస్ట్, రక్త బంధం ట్రస్ట్ సేవలు అమూల్యమైనవి

**- ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిపేంద్ర నాయక్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని రజిని ట్రస్ట్, రక్త బంధం ట్రస్ట్ సేవలు అమూల్యమైనవని ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తీపేంద్ర నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త బంధం రజనీ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి తిపేంద్ర నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్నదానం బ్రహ్మస్వరూపమని, అన్ని దానాల కన్నా అన్నదాన ముఖ్యమని వారు తెలిపారు. దాదాపు 70మందికి సూపర్డెంట్ చేతుల మీదుగా అల్పాహారాన్ని పంపిణీ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అనంతరం వారికి కృతజ్ఞతలను తెలిపారు. తదుపరి రజనీ ట్రస్ట్, రక్త బంధం ట్రస్ట్ అధ్యక్షులు కన్నా వెంకటేష్ మాట్లాడుతూ నేటి ఈ సేవా కార్యక్రమం పట్టణానికి చెందిన చిప్పల చంద్రశేఖర్, అనిత, కుమారుడు చిప్పల యశ్వంత్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలుపుతూ, దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కేతా లోకేష్, చంద్రశేఖర్ రెడ్డి, దాదు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి పనులపై
## సామాజిక తనిఖీలకు ఏర్పాటు

**మూడు బృందాలతో నెలపాటు తనిఖీలు - డిఆర్పి భగవాన్**



తాడిమర్రి మేజర్ న్యూస్ : మండల పరిధిలో ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న పనులపై సామాజిక తనిఖీలు నిర్వహించడానికి ఎంపిడిఓ వెంకట రంగా రావు అధ్యక్షతన మండల కార్యాలయంలో పరస్పర సహకార సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సామాజిక తనిఖీలకు సంబంధించిన విధి విధానాలు, బృందాల బాధ్యతలు, తనిఖీల కాలవ్యవధి తదితర అంశాలు చర్చించబడ్డాయి. ఈ సందర్భంగా డిఆర్పి భగవాన్ మాట్లాడుతూ, ఈసారి మండలం మొత్తం మీద కేవలం మూడే డిఆర్పి బృందాలతో సామాజిక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గతంలో మాదిరిగా కొద్ది రోజుల్లో పూర్తి చేయకుండా, నెలపాటు విస్తృతంగా తనిఖీలు కొనసాగనున్నాయని పేర్కొన్నారు. ఒకేసారి మూడు మండలాల్లో ఏకకాలంలో తనిఖీలు ప్రారంభమవుతాయని చెప్పారు. ఒక్కో డిఆర్పి బృందం 4-5 పంచాయతీల్లో పనిచేస్తూ గ్రామస్థాయి తనిఖీలు నిర్వహించి, గ్రామ సభలు నిర్వహించిన తర్వాత మండల స్థాయిలో ప్రజావేదిక (పబ్లిక్ హియరింగ్) ఏర్పాటు చేస్తారని వివరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ వెంకట రంగా రావు మాట్లాడుతూ, ప్రస్తుతం సాగుతున్న ఉపాధి హామీ పనులకు ఎలాంటి అంతరాయం కలగకుండా తనిఖీలు సజావుగా సాగాలని సూచించారు. ప్రతి డిఆర్పి తన బృందంతో స్థానికంగా అవసరమైనంతకాలం ఉండి తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. ఉపాధి సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, టెక్నికల్ స్టాఫ్ తమవంతు సహకారం అందించాలని కోరారు. రామాపురం పంచాయతీతో తనిఖీల ప్రారంభం ,రామాపురం ,చిల్లకాండయ్యపల్లి, ,నార్పింపల్లి ,నిడిగల్లు,,తాడిమర్రి పంచాయతీల్లో తనిఖీలు చేపట్టనుంది. మిగిలిన రెండు బృందాలు తమకు కేటాయించిన వేరే మండలాల్లో ప్రస్తుతం తనిఖీలు నిర్వహిస్తున్నాయని, త్వరలోనే ఈ మండలంలోనూ తమ కేటాయించిన గ్రామాలలో తనిఖీలు ప్రారంభిస్తారని ఎంపిడిఓ పేర్కొన్నారు. సమావేశంలో ఏపీఓలు అనిల్ కుమార్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, ఈసి అశోక్ కుమార్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు, సివోలు, ఎఫ్ఎ లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీనరసింహ స్వామి ప్రథమ వార్షికోత్సవం



నార్పల మేజర్ న్యూస్ మండల కేంద్రంలో వెలసిన అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో వెలసిన లక్ష్మీ నరసింహ స్వామి ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మేంద్రస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి కళ్యాణోత్సవం, ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు నిర్వహించారు. అంతకు ముందుగా స్వామివారికి, మూల విరాట్ కి పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమంను నిర్వహించమని బ్రహ్మేంద్రస్వామి తెలిపారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు చేశారు.

## గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తాం



రాప్తాడు మేజర్ న్యూస్ :గ్రామీణ ప్రాంత ప్రజలకు , బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తాం అని కెనరా బ్యాంకు జీ.యం ఐ. పాండురంగ మితంతయ్య, జీ.ఆర్.ఎం. శ్రీనివాసులు అన్నారు. మండల పరిధిలోని గొందిరెడ్డిపల్లిలో కెనరాబ్ బ్యాంకు నూతన కార్యాలయాన్ని లాంఛనంగా బ్యాంకు అధికారులు ప్రారంభించారు. జీ, ఎం, ఆర్,ఎం. మాట్లాడుతూ గొందిరెడ్డిపల్లి కెనరా బ్యాంక్ శాఖ నందు 5,600 మంది ఖాతాదారులు ఉన్నారన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు, రైతులకు పాడి రైతులకు, చేతివృత్తుల దారులకు, పరిశ్రమలకు,విరివిగా రుణాలను అందించామన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి మరిన్ని రుణాలను తీసుకో వాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సీనయ్య,ఎంపీటీసీ సభ్యుడు జాపర్ ,మేనేజరు అనిల్ కుమార్, అధికారులు అశోక్ కుమార్, భార్గవ్ కుమార్,హిమ బిందు, మధుసూదన్, ఖాదర్ భాష, , ఏపీఎం సునీత ఉమాదేవి స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఉష శ్రీ చరణ్



లేపాక్షి మేజర్ న్యూస్లేపాక్షి మండలం చోళ సముద్రం గ్రామంలో ఎంపీపీ జి వెంకటరత్నమ్మ, వైసిపి మాజీ మండల కన్వీనర్ జి నారాయణస్వామిల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా వైసీపీ అధ్యక్షురాలు ఉషశ్రీ శరణ్ ,ఈ సందర్భంగా వైసిపి కార్యకర్తలతో కలిసి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి విచ్చేసిన ఉషశ్రీ శరణుకు ఎం పి పి వెంకటరత్నమ్మ, నారాయణ స్వామీలు పుష్పగుచ్ఛలందించి స్వాగతం పలికి సన్మానించారు,నూతన గృహ పూజా కార్యక్రమంలో పాల్గొని ఎంపీపీ కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు, అనంతరం తేనేటి విందు స్వీకరించారు, ఈ కార్యక్రమంలోజడ్పీటీసీ బాణాల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు, %జీఖ% ప్రభాకర్ స్వామి, కొండూరు అశ్వేత, కంచిసముద్రం ఆదినారాయణ, మాజీ సర్పంచ్ నాయనపల్లి %చీ%. తిప్పన్న, నాయకులు,ఎర్రబల్లి మంజునాథ్ రెడ్డి , శెట్టిపల్లి జగన్మోహన్ రెడ్డి , కానిశెట్టి పల్లి నరసింహారెడ్డి,నాగేపల్లి శంకర్ రెడ్డి, సిరివరం బాలు, గోపాల్ రెడ్డి, కోడిపల్లి లక్ష్మి నారాయణ రెడ్డి, ఎర్రపారెడ్డి, నరసింహ రెడ్డి, వడ్డిపల్లి శీనా,స్థానిక నాయకులు, క్రిష్టప్ప, %లాజ%, మోహన్, %ఖ% తిప్పన్న, ఎస్ నరేష్, %బా% వెంకటేష్ , పి నాగరాజు, %జు% అంజి, రాము, అనిల్ కుమార్,అశోక్,శ్రీనివాసులు మంజు.తదితరులు పాల్గొన్నారు.లి

## కూటమి ప్రభుత్వం రైతన్నల ప్రభుత్వం..

**తెలుగు యువత ప్రధాన అధ్యక్షుడు బ్రహ్మ**



రామగిరి మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం రైతన్నల ప్రభుత్వం అని రామగిరి తెలుగు యువత ప్రధాన అధ్యక్షుడు బ్రహ్మ పేర్కొన్నారు. మంగళవారం రామగిరి మండలం గంతి మర్రి పంచాయతీ కలికివాండ్లపల్లి గ్రామంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రైతులకు అందించిన ప్రభుత్వ పథకాలకు సంబంధించిన కరపత్రాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా రైతన్నల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను గూర్చి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అగ్రికల్చరల్ అసిస్టెంట్ క్రాంతి, నరేష్ ,రైతులు పాల్గొన్నారు.

## నా కుమారుడ్ని చంపింది
# అమ్మాయి తల్లిదండ్రులే

**అమ్మాయిని ప్రేమించినందుకా... నాకున్న ఒక్క కొడుకుని చంపారు - మృతుని తల్లిదండ్రులు**

**మాకు న్యాయం చేయాలంటూ పోలీసులను ఆశ్రయించిన మృతుని కుటుంబ సభ్యులు**

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** బ్రహ్మసముద్రం మండలం తీట కళు గ్రామానికి చెందిన బోయ ఆనంద్ అనే యువకుడు గత రెండు రోజుల క్రితం మరణించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పథకం ప్రకారమే నా కుమారుని హత్య చేశారంటూ మృతుని కుటుంబ సభ్యులు మృతుని తండ్రి వెంకటేశులు, చెల్లెలు వరలక్ష్మి పోలీసులను ఆశ్రయించారు. వివరాలు ఇలా ఉన్నాయి... ఎనకల్లు గ్రామానికి చెందిన కమ్మ కులానికి చెందిన అభినయ తో గత ఐదు సంవత్సరాల నుండి మా కుమారుడు ప్రేమించుకున్నారని, ఈ విషయం అమ్మాయి తల్లిదండ్రులు తెలుసుకొని నన్ను నా భార్యను, అమ్మాయి ఇంటికి పిలిపించి కొట్టి చిత్రహింసలకు గురి చేశారన్నారు. ఇదే విషయం బ్రహ్మసముద్రం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు మా గ్రామానికి వచ్చి పెద్దమనుషుల సమక్షంలో నీ కుమారుడ్ని దూరం పంపించాలని నిర్ణయించారన్నారు. పెద్దమనుషుల నిర్ణయం కోసం నా కుమారుడిని బెంగళూరు కి ఉద్యోగం రీత్యా పంపించామన్నారు. పంపించిన సంవత్సరం తర్వాత అభినయకి వేరే అబ్బాయితో వారి తల్లిదండ్రులు వివాహం చేశారన్నారు. అయితే వివాహం ఆయన అబ్బాయితో అభినయ అమ్మాయి, మా పక్క గ్రామంలో ఉండే వాల్మీకి కులస్తుడు బోయ ఆనంద్ తో నాకు పరిచయం ఉందని, ఆ అమ్మాయి చెప్పడంతో వారిద్దరూ చట్టపరంగా విడాకులు పొంది విడిపోయారు అని చెప్పారు. బెంగళూరులో ఉద్యోగం చేస్తున్న నా కుమారుడిని నమ్మించి అభినయ అనే యువతి మా ఇంట్లో రెండో వివాహం నాకు చేస్తున్నారని, నీవు వచ్చి మా కుటుంబ సభ్యులతో మాట్లాడాలని నా కుమారునికి పదేపదే ఫోన్లో ద్వారా చెప్పడంతో, నా కుమారుడు కళ్యాణ్ దుర్గం పట్టణానికి వచ్చాడన్నారు. అయితే నా కుమారుడిని అభినయ, వారి తల్లిదండ్రులు బంధువులు కలిసి, నమ్మించి పెట్రోల్ బంక్ దగ్గర తీసుకెళ్లి కొట్టి గడ్డి మందు తాపి చిత్రహింసలకు గురిచేసి నా కుమారుని అమ్మాయి తల్లిదండ్రులే చంపారని, మా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని మృతుని తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు, పట్టణంలోని కోర్టు ఆవరణలో విలేకరుల సమావేశంలో కన్నీరు మున్నీరై వివరించారు. అమ్మాయి కుటుంబ సభ్యుల నుండి మా కుటుంబానికి ప్రాణహాని ఉందని మృతుని తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు మొరపెట్టుకున్నారు. పోలీసులు నా కుమారుని మృతికి కారకులైన వారిని శిక్షించాలని, పోలీసులకు మృతుని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. ఇదే విషయం మేజర్ న్యూస్ సిఐ హరినాథుని వివరణ కోరగా.. ఈ నెల 20వ తేదీన రాయదుర్గం రోడ్డు నందుగల పెట్రోల్ బంక్ వెనక సైడ్ గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు చెల్లెలకు ఫోన్ ద్వారా చెప్పాడన్నారు. ఇదే విషయం మృతిని స్నేహితులు ప్రాణాపాయం లో ఉన్న ఆనందును చికిత్స కొరకు కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారని, మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ మరణించాడని సిఐ హరినాథ్ వివరణ ఇచ్చారు.





## పెట్టుబడులు తగ్గించుకొని ఆదాయ వనరులు పెంచుకోవాలి - తెదేపా కన్వీనర్ వన్నారెడ్డి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** రైతులు తమ పొలాలపై పెట్టుబడులు తగ్గించుకొని ఆదాయం వచ్చే విధంగా చూసుకోవాలని కనేకల్ మండల రైతులకు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ వన్నారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రైతులతో కన్వీనర్ వన్నారెడ్డి మాట్లాడుతూ రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు కణేకల్ మండలం, కణేకల్ మేజర్ పంచాయితీ, మారేంపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలు నిర్వహిస్తున్న రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చామన్నారు. రైతులు పెట్టుబడి తగ్గించుకుని, దిగుబడి మరియు ఆదాయం పెంచుకునే విధంగా సలహా సూచనలు తీసుకుని, దానికి అనుగుణంగా అధికారులు ప్రణాళికలు రూపొందించి మరియు రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. మాట చెప్పిన విధంగా అన్నదాత సుఖీభవ కూడా రెండవ విడతలో భాగంగా రైతుల ఖాతాల్లోకి 7వేలు రూపాయలు జమ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జగదీష్ బాబు, మాజీ కన్వీనర్ లాలెప్ప క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద రాజులు, మార్కెట్ యార్డ్ సభ్యులు చాంద్ భాష, చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్, ఆంధ్ర ప్రగతి బ్యాంకు అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్తా, వెంకటేశులు చౌదరి, దత్త వరుణ్, కవిటి మాబు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ పటేల్ సేవలు నిత్య స్మరణీయం

**మై భారత్ ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ 150 ఏకతా పాదయాత్ర**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ అనంతపురం జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ 150 ఐక్యత ఏక్ భారత్ ఆత్మ నిర్భర్ భారత్ మార్చ్ పాదయాత్రను గుంతకల్లు నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ, సిఐ మనోహర్, ఆ నలుగురు సేవా సమితి వ్యవస్థాపకులు మంజుల వెంకటేష్, మై భారత్ ప్రోగ్రాం ఇంచార్జ్ జి శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బిసాటి జీవన్ కుమార్, జయ మరుతి, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, రాయల్ రంగా పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణ స్వామి మాట్లాడుతూ రాజనీతిజ్ఞుడు, భారత తొలి హోమ్ మంత్రి భారతదేశాన్ని ఉక్కు సంకల్పంతో ఐక్యం చేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదిన వారోత్సవాలలో భాగంగా దేశవ్యాప్తంగా సర్దార్ 150 ఐక్యత ర్యాలీ పాదయాత్రను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 సంవత్సరాలు పూర్తి అయినా కూడా ఇప్పటికి భారతవని గుర్తు పెట్టుకుంటుంది అంటే అది కేవలం ఆయన మన భారతదేశానికి చేసిన కృషి సేవలు అని పేర్కొన్నారు. అలాగే సర్దార్ పటేల్ 565 సంస్థానాలను ఏకం చేసి భారతదేశం ముక్కలు కాకుండా ఐక్యంగా ఉండేలా కృషి చేశారని పేర్కొన్నారు. తదుపరి జెండా ఊపి సర్దార్ 150 ఐక్యత ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో దాదాపు 1000మంది యువత పాల్గొని జాతీయ జెండాను చేత పట్టుకుని దేశ భక్తి నినాదాలతో బీరప్ప గుడి సర్కిల్ నుంచి ఆర్.టి.సి. బస్టాండ్, మీదుగా ఎన్ టి ఆర్ సర్కిల్ వరకు ర్యాలీగా రావడం జరిగింది. ఎన్ టి ఆర్ సర్కిల్ లో యువత అంతా కలిసి ఐక్యత ప్రతిజ్ఞ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.పి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, లక్ష్మయ్య, ఆ నలుగురు సేవా సమితి సభ్యులు కేశవ, చక్రి, ప్రగతి పదం యూత్ అసోసియేషన్ సభ్యులు అంబరీష్ రాయల్ మరియు మహేంద్ర, గోపి, అధ్యాపకులు, మై భారత్ వాలంటీర్లు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, ఎన్ సి సి కాడేట్స్, విద్యార్థిని విద్యార్థులు, యువతీ యువకులు పాల్గొన్నారు.




## మాజీ ఎంపీ వైసీపీ నాయకులు హుందాగా మాట్లాడాలి - మండల కన్వీనర్ శ్రీరాములు

**ఎమ్మెల్యే సురేంద్రబాబు అభివృద్ధిని చూసి ఓర్వలేకే వైసీపీ ఆరోపణలు - జడ్పిటిసి పద్మావతి**

**సొంత నిధులతో ఎమ్మెల్యే అభివృద్ధి చేస్తున్నారు - రామ్మోహన్**



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి నాయకులు, మాజీ ఎంపీ తలారి రంగయ్య హుందాగా మాట్లాడాలని మండల కన్వీనర్ శ్రీరాములు అన్నారు. పట్టణంలోని ప్రజా వేదికలో విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు మండల కన్వీనర్ శ్రీరాములు, జడ్పిటిసి పద్మావతి, రామ్మోహన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సురేంద్రబాబు నియోజకవర్గం అంతట అభివృద్ధి చేస్తుంటే మాజీ ఎంపీ తలారి రంగామాజీ ఎంపీ చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని వైసీపీ నాయకులపై మండిపడ్డారు. నియోజకవర్గంలో సొంత నిధులతో అభివృద్ధి చేస్తుంటే, వైసీపీ నాయకులు విమర్శించడం మంచిది కాదన్నారు. ఉన్నతమైన పదవి గ్రూపును అధికారిగా పనిచేసి, ఏక వచనంతో సంభోదించడం మాజీ ఎంపీ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా ఉషాశ్రీ చరణ్ ఉన్నప్పుడు కళ్యాణ్ దుర్గం వైపు మాజీ ఎంపీ ఎందుకు చూడలేదని విమర్శించారు. బీటీపీ కాల్వపనుల కోసం తెలంగాణ నుండి పెద్దపెద్ద హిటాచలు తెప్పించి కాలువ పనులు ఎమ్మెల్యే సురేంద్రబాబు చేయిస్తున్నారన్నారు. బ్రహ్మసముద్రం మండలం కానీ, నియోజకవర్గంలో చెరువులు కానీ రోడ్లు కానీ ఎంపీగా ఉన్నప్పుడు గుర్తు రాలేదన్నారు. ఇప్పటికే సిసి రోడ్లు, మూడు కోట్ల రూపాయలు పనులు పూర్తి చేశామన్నారు. వేపులపర్తి పోలేపల్లి రహదారి ఉషశ్రీ చరణ్ భైరవంతిప్పకు శంకుస్థాపన చేస్తే, ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రారంభించారన్నారు. కళ్యాణదుర్గం నుంచి కన్వేపల్లి రహదారుకు 18 కోట్లు మంజూరు అయ్యాయని అన్నారు. మద్యం షాపులు బెల్ట్ షాపులు, ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు ఎలాంటి సంబంధం లేదన్నారు. అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారని, అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేయడం మంచిది వైసీపీ నాయకులు, మాజీ ఎంపీ విమర్శించడం మానుకోవాలని హితవు పలికారు.

## నమూనా పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలపై అవగాహన

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిల్లలకు ఓటింగ్**



**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు రాజకీయంపై అవగాహన కల్పించడం జరిగింది. ఎమ్మెల్యే ను ఎలా ఎన్నుకుంటారు, ఎంపీలను ఎలా ఎన్నుకుంటారు, మంత్రులను ఎలా ఎన్నుకుంటారు, మరియు ముఖ్యమంత్రిని ఎలా ఎన్నుకుంటారు అనేదానిపై పూర్తి అవగాహన కల్పించడం కోసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నమూనా పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. ఓటు ఎలా వేయాలి ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలి అన్నదానిపై పూర్తి అవగాహన కల్పిస్తూ ఒక నమూనా బ్యాలెట్ పై ఎంపీ.కి ఓటు, మరో నమూనా బ్యాలెట్ పై ఎమ్మెల్యే, కి ఓటు, ఆ పాఠశాల విద్యార్థిని విద్యార్థుల చేత ఓటు వేయించి రాజకీయంపై అవగాహన కల్పించామని ఆ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అమర్నాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.






## ఎస్సీ హాస్టల్ రూపురేఖలు మారుస్తున్న ఎమ్మెల్యే

**శరవేగంగా ఎస్సీ హాస్టల్ పనులను చేయిస్తున్న రామ్మోహన్**

**పిల్లలను తీర్చిదిద్దడమే నా లక్ష్యం వార్డెన్ శ్రీనివాసులు**

**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** బాలుర ఎస్సీ హాస్టల్ రూపురేఖలను ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆదేశాల మేరకు కాంట్రాక్టర్ రామ్మోహన్, వార్డెన్ శ్రీనివాసులు శరవేగంగా పనులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా వార్డెన్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎమ్మెల్యే సురేంద్రబాబు, కాంట్రాక్టర్ రామ్మోహన్, కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు ఆధ్వర్యంలో హాస్టల్లో పనులను శరవేగంగా చేస్తున్నారన్నారు. పిల్లలను తీర్చిదిద్దడమే నా ముఖ్య ఉద్దేశమని, నిరుపేద కుటుంబాలకు సంబంధించిన పిల్లలను చదువుతోపాటు క్రమశిక్షణ నేర్పించడం, నా లక్ష్యమని వార్డెన్ శ్రీనివాసులు పేర్కొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం



బొమ్మనహల్, మేజర్ న్యూస్ : రైతన్న మీకోసం అను కార్యక్రమంలో భాగంగా ఉంతకల్లు గ్రామంలోని ఆర్డిటి కాలనీలో మహిళా రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయంలో ఉన్న పంచ సూత్రాలను వివరించారు. ఎరువులు, పురుగు మందులు, కలుపు మందుల వాడకాన్ని తగ్గించి తద్వారా పెట్టుబడేను కూడా తగ్గించి, అధిక దిగుబడులు ఎలా పొందాలో వివరించడం జరిగింది. ప్రకృతి సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులకు మార్కెట్లో కూడా మంచి డిమాండ్ ఉందని తెలియజేశారు. రసాయనాల వాడకం తగ్గించి భూసారం ఆరోగ్యకరమైన రీతిలో ఉండడమే ప్రకృతి సేద్యం యొక్క ప్రధాన ఉద్దేశం. పాడి పరిశ్రమ ప్రోత్సాహానికి పశువులకు నేటి తొట్టల నిర్మాణం, గోకులాలు, పశుగ్రాసాల పెంపకం, పశుదానా పంపిణీ, పశువుల ఆరోగ్య పరిరక్షణకు అన్ని టీకాలు అందిస్తున్నామన్నారు. రైతుల నుంచి కూడా ప్రస్తుతం వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సేవ కేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, మండల వ్యవసాయ అధికారి, మండల పశు వైద్యాధికారి పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో
# డాక్టర్ కార్తీక్ రెడ్డి సంతాప సభ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో విధులు నిర్వహిస్తూ డాక్టర్ కార్తీక్ రెడ్డి పంపనూరు సమీపంలో గల్లంతయి 17వ తేదీ సోమవారం మృతి చెందిన సంఘటన సంబంధించి, బెలుగుప్ప స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం డాక్టర్ కార్తీక్ రెడ్డి సంతాప సభ నిర్వహించారు. ఈ సభ ఎంపీపీ పెద్దన్న, డాక్టర్ ప్రియాంక, రిషికేష్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, తగ్గుపర్తి రాధాకృష్ణ, సర్పంచులు సాలిబాయి, రామ్మోహన్ చౌదరి, శ్రీనివాస కాన్వెంట్ కరస్పాండెంట్ శ్రీనివాసులు పాల్గొని సభ నిర్వహించారు, డాక్టర్ మృతికి సంతాపం తెలుపుతూ మౌనం పాటించారు. కార్తీక్ రెడ్డిసార్ మీ రూపం మా కళ్ళ ఎదుట ఉండి, మీ మాటలు మాకు వినిపిస్తూనే ఉన్నాయి. మా మనసులో చిరస్థాయిగా నిలిచిన, మీ మరణం మాకు తీరని లోటని, అనంతరం డాక్టర్లు నాయకులు మాట్లాడుతూ డాక్టర్ విద్యార్థి దశ నుంచి చదువులో నేర్పరి అని, ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు నవోదయ పాఠశాలలో సీటు సంపాదించడని అలాగే ఇంటర్మీడియట్ విజయవాడలో చదివి కర్నూలు మెడికల్ కాలేజీలో గవర్నమెంట్ సీటు సాధించి డాక్టర్లుగా బెలుగుప్పలో విధులు నిర్వర్తించి మంచి పేరు ప్రతిష్ట సంపాదించుకున్నారు. అలాగే కింద స్థాయి ఉద్యోగులతో వినియంగా మాట్లాడే వారని, అలాంటి వ్యక్తి లేదు, రాదు అని అనుకుంటే చాలా బాధగా ఉందన్నారు. ఇలాంటి రోజు వస్తుందని, డాక్టర్ గురించి ఇలా మాట్లాడవలసి వస్తుందని అనుకోలేదన్నారు. సొంత మండలంలో పనిచేస్తూ ప్రజలకు సేవ చేయాలని తపన ఉండేదని కానీ దేవుడు ఇలా చేశాడని, మేం డాక్టర్ గురించి మాట్లాడుతుంటే కింద స్థాయి సిబ్బంది బాధపడటం మమ్మల్ని బాధపెట్టిందని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటరమణ, పద్మావతి, విజయ్ కుమార్, రాంబాబు, విజయ్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏళ్లు గడుస్తున్నా నూతన వంతెనకు మోక్షం ఏది?

### అలసత్వం వహిస్తున్న కాంట్రాక్టర్లు
### ఈ ఏడాది అయినా పూర్తి అయ్యేనా ?



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రంలోని శ్రీ చిక్కనేశ్వర వడియారూ చెరువుకి ఆనుకొని ఉన్న కనేకల్ నుండి గంగలాపురం రచ్చ మర్రి గ్రామాలకు వెళ్లే వంతెన ప్రమాదం అంచునా ఉండి ఇది పురాతన వంతెన కావడంతో పిల్లర్లు చీలి కులడానికి సిద్ధంగా ఉంది ఇప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ప్రజలు భయాందోళనతో ఉన్నారు. ఇప్పుడు వరి కోత సీజన్ కావడం వలన వంతెన పక్కనే చాలా వరి పొలాలు ఉండటం వలన రైతులకు చాలా ఇబ్బందికరంగా మారింది. 100 మీటర్లు కనేకల్లు కు రావాలంటే దాదాపు తొమ్మిది కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తుంది. ఎన్నేళ్లు గడుస్తున్న నూతన వంతెన పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే తయారయింది. ఇప్పటికైనా సంబంధిత కాంట్రాక్టర్లు నూతన వంతెనను ఈ ఏడాది నా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు పడకుండా వారి ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత ఎంతైనా ఉంది.

## సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేద్దాం

### ఏఐసీసీ అబ్జర్వర్ పరమేశ్వర నాయక్



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయాలన్న ఉద్దేశ్యంతో ఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఎల్ ఓ పి నాయకులు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు సంఘటన్ శ్రీజన్ అభియాన్ అనే కార్యక్రమంతో పార్టీ ప్రక్షాళనకు పూనుకుందన్నారు. స్థానిక షాది మహల్లో మంగళవారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి ఏఐసీసీ అబ్జర్వర్ పి.టి పరమేశ్వర నాయక్ మాట్లాడుతూ ఇటీవల అహ్మదాబాద్లో జరిగిన ఏఐసీసీ సెషన్ తర్వాత, భారత జాతీయ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా సంస్థాగత పరివర్తన ప్రచారమైన సంగథన్ సృజన్ అభియాన్ను ప్రారంభించిందన్నారు. ఈ చొరవ జిల్లా కాంగ్రెస్ కమిటీల నుండి ప్రారంభించి బలమైన, మరింత జవాబుదారీతనం మరియు ప్రజలకు అనుసంధానించబడిన పార్టీ నిర్మాణాన్ని నిర్మించడం జరుగుతుందన్నారు. డిసిసి అధ్యక్షులను గుర్తించడం, నియమించడం, అధికారం ఇవ్వడం, జవాబుదారీగా ఉంచే విధానాన్ని సంస్కరించడం ద్వారా జిల్లా కాంగ్రెస్ కమిటీలను (డిసిసిలు) బలోపేతం చేయడం ముఖ్య లక్ష్యం అన్నారు. డి సి సి ల కార్యనిర్వాహక కమిటీలను పునరుద్ధరిస్తున్నామన్నారు. కొత్త జిల్లా రాజకీయ వ్యవహారాల కమిటీలను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. డిసిసి పునర్నిర్మాణం పూర్తయిన తర్వాత, మేము బ్లాక్, మండల్ గ్రామ కాంగ్రెస్ కమిటీలను పునరుద్ధరించడానికి ముందుకు వెళ్తాము, పార్టీ స్వరం ప్రతి మూలలో ఉండేలా చూస్తామన్నారు. కాంగ్రెస్ నైతికతను ప్రతిబింబించే మరియు వినయం, దార్శనికత మరియు ధైర్యంతో నాయకత్వం వహించగల నాయకులను గుర్తించడంలో మాకు సహాయపడండని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ కార్యకర్తలు ఒక్కొక్కరితో ప్రత్యేకంగా ఏకాంతంగా వారి వారి అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సి సి అబ్జర్వర్ లు అంబటి రామకృష్ణ యాదవ్, ఆలీ ఖాన్,డి సి సి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ రాంభూపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్చకులకు పారితోషికం.. ధూప దీప నైవేద్యం పథకం వర్తింపచేయాలి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : తరతరాల నుండి హిందూ సాంస్కృతిక వారసత్వమును కొనసాగిస్తూ పూజారులు దేవాలయాలలో పూజలు నిర్వహిస్తున్నారని స్థానిక భక్తుల విరాళాలతో దూప దీప నైవేద్యం కైంకర్యాలను నిర్వహిస్తున్నారు. ఆధ్యాత్మిక సాంస్కృతిక చారిత్రక ప్రాముఖ్యతను గుర్తిస్తూ ప్రభుత్వము పూజారులకు రూ.7000లు ఖర్చులకు మూడు వేల రూపాయలు మంజూరు చేస్తున్నది. సదరు పథకంలో భాగంగా తరతరాలుగా ఆధ్యాత్మిక సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగిస్తున్న కురుబుల ఆరాధ్య దైవమైన బీరప్ప స్వాముల పూజారులకు పారితోషికం మరియు కైంకర్యాల ఖర్చులకు అగు మొత్తమును విడుదల చేయుటకై బీసీ సంక్షేమ మరియు జౌళి మంత్రి ఎస్ సవితమ్మ ప్రభుత్వమునకు విన్నవించారు. దానిపై చర్చగా ప్రభుత్వం 750 కురుపుల గుడికట్టకు రూ.9కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్లు మంత్రి కవితమ్మ కళ్యాణదుర్గంలో 8వ తేదీన జరిగిన శ్రీ భక్తదాసు విగ్రహావిష్కరణలో సభలో ప్రకటించారు. సదరు గుడికట్టకు సంబంధించిన జాబితాలో దాదాపు 1000 సంవత్సరముల దూరం నుండి ఆరాధ్య దైవం శ్రీ దేవాలయం ప్రకటించబడలేదు. శ్రీ అగులూరప్ప స్వామి దేవాలయం పురాతనమైనది. ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుండి భక్తులు ప్రతి సంవత్సరం వచ్చి మొక్కులు తీర్చుకుంటూ ఉంటారు. గ్రామంలో గల కురుబల ఆరాధ్య దైవాలలో శ్రీ అగులురప్ప స్వామి దేవాలయం అత్యంత పురాతన చరిత్ర గలది పూజారులకు ఇచ్చు పారితోషకం నైవేద్య పథకం జాబితాలో ఈ దేవాలయం పేరును చేర్చాలని భక్తులు కోరుతున్నారు.

## విద్యార్థులకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలి





బొమ్మనహల్, మేజర్ న్యూస్ : బొమ్మనహల్ మండలం దర్గా హొన్నూరు నుండి ఉరవకొండ పట్టణానికి విద్యాభ్యాసం చేయడానికి విద్యార్థులు రాకపోకల సౌకర్యాలు సరిగా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. దర్గా హొన్నూరు, గోవిందవాడ, కలవెళ్లి తిప్పు, తదితర గ్రామాలకు చెందిన విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారు. రాయదుర్గం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రాయదుర్గం, బళ్ళారి మీదుగా తిరుగుతున్న బస్సులు సరిగా రాకపోవడంతో బాలికల విద్యార్థులు కాలనడకతో గ్రామాలకు చేరుకుంటున్నారు. గోవిందవాడ జిల్లా పరిషత్ హై స్కూల్లో చదువుతున్న బల్లనగుడ్డం బాలికలు ఆర్టీసీ బస్సు సరిగా రాకపోవడంతో దాదాపు 80 మంది విద్యార్థులు కాలం నడకతో గ్రామాలకు చేరుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రాయదుర్గం ఆర్టిసి వారు విద్యార్థులకు సకాలంలో బస్సులు నడపాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## నెలలోపే తారు రోడ్డు నిర్మాణం

### ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుపై గ్రామస్థుల హర్షం



సెట్టూరు, మేజర్ న్యూస్ : శెట్టూరు మండలం చెర్లోపల్లి ప్రధాన రహదారి నుంచి ఖైరేవు గ్రామానికి ఈ నెల 3న భూమి పూజ చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కేవలం 23 రోజుల్లోనే తారు రోడ్డు పనులు పూర్తికావచ్చాయి అంటే ఆయన నిబద్ధత, పనుల్లో వేగం, నాణ్యత ఇలా చెప్పుకుంటూ పోతే ఎమ్మెల్యే ఏదైనా సంకల్పిస్తే ఆపని శరవేగంగా పూర్తి అవుతాయి అంతే. ఇచ్చిన మాట ప్రకారం ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడిన ఖైరేవు గ్రామ ప్రజల చిరకాల వాంఛ గ్రామానికి తారు రోడ్డు నేడు అది నెరవేర్చిన ఘనత ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకే దక్కిందని గ్రామస్థులు, వాహనదారులు ఆయన అభివృద్ధికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమంలో ఏవో మహేష్



కంబదూరు, మేజర్ న్యూస్ : మండలంలోని పాళ్యూరు గ్రామంలో రాష్ట్ర కూటమి ప్రభుత్వం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై నూతన విధాన్ని అమలు చేస్తూ రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ఎంతో పటిష్టంగా ఏర్పాటు చేసిందని అగ్రికల్చర్ ఏవో మహేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రైతులకు సకాలంలో పీఎం కిషన్, అన్నదాత సుఖీభవ నిధులు అందకపోతే రైతన్న మీకోసం కార్యక్రమంలో రైతులు సమస్యను పరిష్కరించేందుకే ఈ కార్యక్రమం నిర్వహించారని ఏవో మహేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా

# జై భీమ్ రావ్ భారత్ పార్టీ అండ..

## జిల్లా అధ్యక్షులు రామప్ప ఆదేశాల మేరకు విద్యార్థులు కు నోట్ బుక్స్ పంపిణి

**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు మండలం:జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో కూడేరు మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ వర్గాలకు చెందిన పేద విద్యార్థుల కోసం మంగళవారం ఉచిత ట్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కేంద్రం ద్వారావిద్యార్థులకునాణ్యమైన విద్యనుఉచితంగాఅందించేందుకు జైభీమ్ రావ్ భారత్ పార్టీ కృషి చేస్తోంది. ఉచిత ట్యూషన్ కేటాయింపు మరియు సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా, జైభీమ్ రావ్ భారత్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ ఆదేశాల మేరకు, కూడేరు మండలంలో నిర్వహిస్తున్న ఉచిత ట్యూషన్ కేంద్రంలో చదువుతున్న విద్యార్థులకు ప్రోత్సాహం అందించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.

**లక్ష్యం:** ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్య.

ఉచిత ట్యూషన్ కేంద్రంలో చదువుతున్న దాదాపు 25 మంది విద్యార్థులకు అవసరమైన నోట్‌బుక్స్ మరియు ఇతర విద్యార్థి సామగ్రి,పెన్నులు, పెన్సిళ్ళు వంటివిపంపిణీ చేయడం జరిగింది.ముఖ్య అతిథిగా జైభీమ్ రావ్ భారత్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు శ్రీ రామప్ప నాయక్. పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ మాట్లాడుతూ, విద్య అనేది పేదరిక నిర్మూలనకు ప్రధాన ఆయుధమని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల మేరకు పేద విద్యార్థులకు అండగా నిలబడాల్సిన బాధ్యత తమ



పార్టీపై ఉందని తెలిపారు.ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను పెట్టుకోవాలి. ఈ ఉచిత ట్యూషన్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదవాలి. విద్యార్థుల భవిష్యత్తుకు చేయూతనిచ్చేందుకు మా పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందిఅని ఆయన అన్నారు.ఉచిత ట్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంలో విద్యార్థులకు సామగ్రిని పంపిణీ చేయడంలో రామప్ప నాయక్ కృషిని పార్టీ నాయకులు స్థానిక ప్రజలు అభినందించారు.విద్యార్థులకు మరింత ప్రోత్సాహం అందించేందుకు, పార్టీ చేస్తున్న ఈ సేవా కార్యక్రమానికి స్థానిక ప్రజలు, మేధావులు ప్రజా ప్రతినిధులు అందరూ హాజరై తమ ఆశీస్సులను అందించాలని నిర్వాహకులు కోరారు.

# పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 6 ఉద్యోగుల ప్రమోషన్ కౌన్సిలింగ్‌ను వెంటనే పూర్తి చేయండి

**- జిల్లా పంచాయతీ అధికారిని విన్నవించిన పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 6 ఉద్యోగుల సంఘం**

**మడకశిర, మేజర్ న్యూస్:** పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 6 ఉద్యోగుల ప్రమోషన్ కౌన్సిలింగ్ ను వెంటనే పూర్తి చేసి 120 మంది పంచాయతీ కార్యదర్శి ఉద్యోగులకు కౌన్సెలింగ్ ప్రక్రియను పునః ప్రారంభించాలని మంగళవారం పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 6 ఉద్యోగుల సంఘం అనంతపురం జిల్లా పంచాయతీ అధికారిని వినతి పత్రం ద్వారా విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రమోషన్ల కొరకు 120 మందికి అప్రూవల్ అయిన లిస్ట్ ద్వారా 25/11/2025 తేదీ న కౌన్సిలింగ్ జరపవలసి ఉన్నది కానీ కౌన్సెలింగ్ ప్రక్రియ ను జిల్లా పంచాయతీ అధికారి వారు వాయిదా వేయడం జరిగిందన్నారు. ఇందుకు గల కారణం అనంతపురం జిల్లాలోని పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 6 లో పనిచేస్తున్న ఎస్సీ అభ్యర్థుల్లో కేటగిరి 1, 2 లో రోస్టర్ తయారీ విధానంలో తప్పిదాలు జరిగాయి అని కొందరి అభ్యర్థన మేరకు ఈ కౌన్సిలింగ్ ను వాయిదా వేయడం జరిగిందన్నారు.. ఈ రోస్టర్ కు సంబంధించి పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 6 వారికి గ్రేడ్ 5 గా ప్రమోషన్



కల్పిస్తూ తయారుచేసిన 120 మంది లిస్టును ఇదివరకే ఉద్యోగుల అసోసియేషన్ కు వివరించడం జరిగిందన్నారు. ఇందులో ఎటువంటి తప్పిదాలు జరగలేదని తేలడమైనదని అయినా కూడా కొందరి అభ్యర్థన మేరకు కౌన్సిలింగ్ ప్రక్రియ వాయిదా వేయడం జరిగిందన్నారు, దీని ద్వారా ప్రమోషన్ వచ్చే వారికి తదుపరి సీనియారిటీ లో జాప్యం జరుగుతుందని ఇటువంటి వాయిదా లేకుండా రోస్టర్ కరెక్టుగా ఉన్నందున ప్రమోషన్ కౌన్సిలింగ్ ను త్వరగా పూర్తిచేయాలని జిల్లా పంచాయతీ అధికారి వారిని పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 6 ఉద్యోగుల సంఘం వినతిపత్రం ద్వారా విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ సభ్యులు ఉమేష్, మారుతి నాయుడు, నాగభూషణ, హనుమంతు గౌడ్, రాజేష్, నూర్ మహమ్మద్, శ్రీకాంత్ మరియు మంజునాథ్ లు పాల్గొన్నారు.



## ఎస్సీల స్మశాన వాటికలు ఏర్పాటుకు స్థలం చూపాలని వినతి

**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండలం జవకల కొత్తపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు కసెట్టి నారాయణస్వామి మంగళవారం తాసిల్దార్ రామ్నాథ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. బిజెపి నాయకులు నారాయణ స్వామి మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి జెకెపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో 85 కుటుంబాలు వారు. నివాసం ఉన్నారు. ఎస్సీ కాలనీకి స్మశాన వాటికి లేదని, 15 సంవత్సరాల నుంచి తాసిల్దార్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నారు, కాలనీ వాసులకు స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరారు. స్మశాన వాటికకై 705సర్వే నెంబర్లు మూడు ఎకరాల 15 సీట్లు ఉందని, ఈ భూమి అసైన్డ్ భూమి రెండు ఎకరాల స్మశాన వాటిక కేటాయించాలని బిజెపి నాయకులు నారాయణస్వామి, బిజెపి మండల అధ్యక్షులు రామిశెట్టి వేమ నారాయణ, బిజెపి జిల్లా నాయకులు మేకల శ్రీనివాసులు తాసిల్దార్ ను కోరిన వారిలో ఉన్నారు.

# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ముఖచిత్రాన్ని ముద్రించాలి

**- ఎమ్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వరయ్య**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అంబేద్కర్ ముఖచిత్రాన్ని కరెన్సీ నోట్లపై ముద్రించాలని డిమాండ్ చేస్తూ వచ్చే ఏడాది జనవరి 7న డా. బీఆర్ అంబేద్కర్ కన్వెన్షన్ సెంటర్‌లో మహాసభను నిర్వహిస్తున్నట్లు ఎం హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సాత్రి చిన్న ఈశ్వరయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఉపాధ్యాయ భవన్ లో జరిగిన సమావేశంలో మహసభ కరపత్రాలను రాష్ట్ర అధ్యక్షుడు సాత్రి చిన్న ఈశ్వరయ్య మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాకే రామ తీర్థ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూటూరు రామాంజనేయులు, రాష్ట్ర ప్రతినిధి సాకే మల్లేష్, రాయలసీమ అధ్యక్షుడు చియేడు నారాయణస్వామి, ప్రతినిధి సీమల నల్లప్ప, జిల్లా అధ్యక్షుడు ఆర్టీసీ నాగన్న , జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బరాయుడు, జిల్లా ప్రతినిధి పెద్ద ఓబులేసు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంజీవ రాయుడు, జిల్లా నాయకులు కుల్లాయప్ప, కళాకారుల బృందం ఏసన్న,



గౌరవాధ్యక్షులు కేవీన్ మూర్తి సమక్షంలో కరపత్రాలు విడుదల చేశారు. అంబేద్కర్ 32 డిగ్రీలు చేసి రాజ్యాంగం రచించిన మహానుభావుడు, అతని చిత్రాన్ని కరెన్సీపై ముద్రించడం దేశ గౌరవమని పేర్కొన్నారు. రాబోయే మహాసభకు మేధావులు, అంబేద్కర్ వాదులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు పెద్ద ఎత్తున రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లక్ష్మన్న, వెంకటేశులు, శ్రీరాములు, ఎర్రిస్వామి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వార్డులో ఇల్లు లేని వారిని పారదర్శకంగా గుర్తించండి

ప్రభుత్వం స్థలం ఉన్నవారికి నివాస యోగ్యత పత్రాలు అందించడానికి సర్వే..



**హిందూపురం మేజర్ న్యూస్ :-** స్థానిక పట్టణం లోని ప్రతి వార్డులోను ఇప్పటివరకు ఇల్లు పట్టాలు పొందిన వారిని ఇల్లు లేని వారిని గుర్తించాలని వారికి త్వరలోనే ఇంటి పట్టాలు మంజూరు చేయడం హౌసింగ్ స్కీమ్స్ ద్వారా గృహ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని అందుకు గ్రామ కార్యదర్శిలు ఇంటింటా సర్వేని పారదర్శకంగా నిర్వహించాలని మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య కమిషనర్ మల్లికార్జున, డిప్యూటీ తాసిల్దార్ మొయినుద్దీన్ తదితరులు తెలిపారు. అందుకు సంబంధించి మున్సిపల్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శి తో సమావేశం నిర్వహించారు.ప్రతి వార్డులో కూడా ఇప్పటికే పలు పథకాల కింద ఇల్లు పొంది ఉన్నారని వారు ఏ దశలో ఉన్నారో గుర్తించాలని అలాగే ఇప్పటివరకు నివాస స్థలాల లేనివారినీ గుర్తించి నిజమైన లబ్ధిదారులు ఎంపికకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మెజార్టీ పెంచే విధంగా పని చేయండి



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నందు మంగళవారం ఎంపీపీ ఛాంబర్ నందు మడకశిర నియోజకవర్గం లోని ఆగలి మండల జడ్పిటిసి, పరిశీలకుడు ఉమేష్ ఆధ్వర్యంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ బూత్ కమిటీల సభ్యులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశీలకుడు ఉమేష్ మండలం లోని కొన్ని బూతులు నందు మెజార్టీ తక్కువ వచ్చిందని అందుకు గల కారణాలను స్థానిక నాయకు లను అడిగి తెలుసుకున్నారు. తక్కువ మెజార్టీ వచ్చిన బూతులలో మెజార్టీ పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని, మెజార్టీ పెంచేందుకు నాయకులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల సోమశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ కొండయ్య, మండల క్లస్టర్ ఇంచార్జి ప్రసాద్, సర్పంచ్ సిఎన్ఎ సుధాకర్, అక్రమ్ భాష, దొనకొండ ఆనంద్,బోర్వెల్స్ రవి, యూనస్ ,మాజీ కో ఆప్షన్ సికిందర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు , ఎమ్మెల్యే కందికుంట చిత్ర పటాలకు పాలాభిషేకం

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో బస్టాండ్ కూడలిలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చిత్ర పటాలకు మైనార్టీ సోదరులు, టిడిపి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. మసీదుల యందు విధి నిర్వహణలో ఉన్న ఇమామ్ లు, మౌజన్ లకు వేతనాలు పూర్తిగా చెల్లించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మైనార్టీల కు తగిన గుర్తింపు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అబ్దుల్ ఖాదర్, మాజీ ఎంపీపీ మాబు సాబ్ ,జిల్లా మైనార్టీ నాయకులు బార్ బషీర్ అహ్మద్, మాజీ మండల కన్వీనర్ వెంకటశివారెడ్డి, బిసి మండల ఉపాధ్యక్షుడు భాషా, ఐ టిడిపి నాయకులు రాళ్లపల్లి బావాజి,టిడిపి నాయకులు, మైనార్టీ సోదరులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టిఎన్టియుసి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మహాలింగప్ప ఘన సన్మానం



**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 25:** మండల కేంద్రంలోని స్థానిక శరత్ ఫర్టిలైజర్ షాపు నందు నియోజకవర్గ టిఎన్టియుసి ఉపాధ్యక్షుడుకు మాలింగప్ప కు ఘనంగా సన్మాన కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ ఇంకా ముందు ముందు ఉన్నత పదవులను అవరోదించాలని వారు ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. వారికి మహాలింగప్ప ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షుడు మద్దనకుంట రఘు, బోర్వెల్ మల్లికార్జున గౌడ్, సిఐటియు మండల అధ్యక్షుడు మహబూబ్ ఖాన్, వార్డు మెంబర్ పులి కుంట భూతరాజు, శరత్ పర్టీలేజర్ నిర్వాహకుడు శరత్, మిస్టర్ చాయ్ నిర్వాహకులు రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ ఐటికి మరో ప్రతిష్టాత్మక గుర్తింపు

**-ఎన్‌బిఎ టైర్ గుర్తింపు సాధించిన ఎస్ఆర్ ఐటి**

**-ఐదు బి.టెక్ కోర్సులకు ఎన్‌బిఎ టైర్ గుర్తింపు**

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని రోటరీపురం సమీపంలో ఉన్న శ్రీనివాస రామానుజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్ఆర్ఐటి) మరో కీలక విజయాన్ని సాధించింది. అర్హత కలిగిన మొత్తం ఐదు బి.టెక్ అండర్‌గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కోర్సులకు టైర్%-×% కింద నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రెడిటేషన్ (ఎన్ బి ఎ) గుర్తింపు లభించింది.ఈ గుర్తింపు పొందిన ఈ ప్రాంతంలోని మొదటి ప్రైవేట్ స్వయంప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాలగా ఎస్ ఆర్ ఐ టి నిలిచింది.దఈ సందర్భంగా ఎస్ఆర్ఐటి యాజమాన్యం కళాశాల ప్రాంగణంలో మీడియా సమావేశం నిర్వహించింది. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి , ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. బాలకృష్ణ , వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ యం. రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూఎస్ ఆర్ ఐ టి విద్యా ప్రమాణాలకు కట్టుబడి, నిరంతర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. గత కొన్నేళ్లుగా అనేక ప్రతిష్టాత్మక విజయాలను సాధించి, విద్యా రంగంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. 2017లో న్యాక్ (న్యాక్) నుండి 'ఎ' గ్రేడ్, 2018లో మూడు బి.టెక్ కోర్సులకు ఎన్‌బిఎ టైర్%-××% గుర్తింపు, 2019లో స్వయంప్రతిపత్తి (అటానమస్) హోదా లభించాయి.



ఇప్పుడు మొత్తం ఐదు బి.టెక్ కోర్సులకు ఎన్ బి ఎ టైర్%-×% గుర్తింపు రావడం కళాశాల ప్రతిష్టను మరింత పెంచింది" అని తెలిపారు.టైర్%-×% గుర్తింపు పొందిన బి.టెక్ కోర్సులు:కంప్యూటర్ సైన్స్ , ఇంజనీరింగ్ (సి స్ ఈ),ఎలక్ట్రానిక్స్ , కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈఎస్ఈ),ఎలక్ట్రికల్ , ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ),సివిల్ ఇంజనీరింగ్ (సివిల్),మెకానికల్ ఇంజనీరింగ్ (మెకానిక్),ఐఐటీలు ఎన్ఐటీలుకు చెందిన నిపుణులతో కూడిన ఎన్బీఏ పరిశీలనా కమిటీ 2025 జూలై 18 నుండి 20 వరకు ఎస్ఆర్ఐటి క్యాంపస్‌ను సందర్శించి, విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, పరిశోధనా వాతావరణం, పరిపాలనా విధానాలు, ప్లేస్‌మెంట్లు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించినట్లు తెలిపారు. కళాశాలలో ఉన్న పర్యావరణ హితమైన ప్రశాంత వాతావరణం, ఆధునిక ప్రయోగశాలలు, శ్రద్ధగల అధ్యాపకులు, అద్భుతమైన ప్లేస్‌మెంట్లను కమిటీ ప్రశంసించినట్లు పేర్కొన్నారు."ఈ గుర్తింపు, ఎస్ ఆర్ ఐ టి అందిస్తున్న నాణ్యమైన ఇంజినీరింగ్ విద్యకు, విద్యార్థి పురోగతిపై యాజమాన్యం కలిగిన అంకితభావానికి ప్రతీక" అని కరస్పాండెంట్ అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు మద్దతు అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## మూడు చక్రాల వాహనాల ఆన్లైన్

# దరఖాస్తుల గడువు పొడిగింపు

**ఉమ్మడి అనంతపురం జిల్లా ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి**

**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 25:** మూడు చక్రాల వాహనాల ఆన్లైన్ దరఖాస్తుల సమర్పణకు గడువు పొడిగించినట్లు ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లాలకు కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి తెలిపారు. ఏపీ విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ విజయవాడ నేతృత్వంలో మోటరైజ్డ్ మూడు చక్రాల వాహనాల కు దరఖాస్తు చేసుకునేందుకు గడువును పొడిగించినట్లు ఆయన తెలిపారు. 100% ఆర్థోపెడిక్ హ్యాండీక్యాప్డ్ ఉన్న అర్హులైన అభ్యర్థులకు వాటిని అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. దీంతో అర్హులైన వికలాంగులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.



# సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలి

**- మంత్రికి జిల్లా దళిత సంఘాల నాయకులు విజ్ఞప్తి**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయస్వామిని మంగళవారం అమరావతిలోని ఆయన కార్యాలయంలో జిల్లా దళిత సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నెరిమెట్ల ఎల్లన్న, అప్ప కమిటీ జిల్లా అధ్యక్షులు బంగి ఓబులపతి, మాదిగ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్, సంఘం నాయకులు రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లా సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలో



మౌలిక వసతులు కల్పించాలని, టీచింగ్ పోస్టులు ఖాళీలను భర్తీ చేయాలని., గురుకుల పాఠశాలలో హెల్త్ సూపర్వైజర్లు, వంట మనుషుల, ఇతర సిబ్బంది ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు.గురుకుల పాఠశాలలో వార్డెన్ రెగ్యులర్ పోస్టును నియమించాలని, ప్రతి వసతి గృహానికి మెయింటెనెన్స్ ఖర్చులకు నిధులు మంజూరు చేయాలని కోరారు.కొత్త రేట్లు ప్రకారం మెను చార్జీలు పెంచాలని,మొలక లేడు గురుకుల పాఠశాలను వెంటనే ప్రారంభించాలని మంత్రిని కోరారు. మంత్రి స్పందిస్తూ వారం రోజుల్లోపు ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ తెలిపారు.

## అరవకూరు తెలుగుదేశం పార్టీ

# నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు మండలం ఆరవకూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో అరవకూరు తెలుగుదేశం పార్టీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఆరవకూరు గ్రామ టీడీపీ అధ్యక్షుడిగా రెండోసారి అంకె శ్రీరాములు .ఉపాధ్యక్షుడు కురుగుంట శివప్రసాద్. ప్రధాన కార్యదర్శి గా కురుబ శ్రీనివాసులు. కోశాధికారి తోపుదుర్తి వరదప్ప.కార్యనిర్వాహక కార్యదర్శి లు గా బంది సంగప్ప. పూజారి సుబ్బారాయుడు చాకలి ముత్యాలక్క. కార్యదర్శి లు కవుల నారాయణ కురుబ సిద్ధప్ప వెంకట సుబ్బారెడ్డి లు ని ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు కార్యకర్తలు యువత అందరూ పాల్గొన్నారు... ఈ సందర్భంగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీ సభ్యులు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ కు. పయ్యావుల శ్రీనివాసులు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నిజాయితీకి బదిలీ శిక్షా?

**అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్ల బదిలీ చుట్టూ, రాజకీయ కోణం**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం జిల్లాలో రూరల్ పరిధిలో సేవలు అందిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వర్లును హెడ్క్వార్టర్‌కి బదిలీ చేస్తూ నిన్నటి దినం జారీ చేసిన ఉత్తర్వులు జిల్లాలో పోలీసు వర్గాల్లోనూ, ప్రజల్లోనూ పెద్ద చర్చకు దారితీశాయి. అక్రమ ఇసుక రవాణా, మట్టి తరలింపు మరియు ఇతర అసంఘటిత కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటున్న అధికారిపై అకస్మాత్తుగా వచ్చిన బదిలీ నిర్ణయం పలు అనుమానాలను రేకెత్తిస్తోంది. అక్రమ రవాణాపై కఠిన చర్యలు%ౌ% రూరల్‌లో క్లీనింగ్ ఆపరేషన్ డీఎస్పీ వెంకటేశ్వర్లు రూరల్ పరిధిలో బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఇసుక, ఎర్రమట్టి మరియు ఇతర అక్రమ రవాణాపై దాడులు, పట్టివేయింపులు, కేసులు నమోదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు తీసుకెళ్తున్న పలువురు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకోవడం, మాఫియా ధోరణిలో వ్యవహరించే వ్యక్తులకు స్ట్రీట్ వార్నింగ్ ఇవ్వడం వంటి చర్యలు ఆయనను ప్రజల్లో ప్రశంసలకు నోచుకున్నాయి.అయితే ఈ చర్యలు కొంతమంది స్థానిక రాజకీయ నాయకుల ఆగ్రహానికి గురైనట్టుగా తెలుస్తోంది. మా ట్రాక్టర్లను పట్టుకుంటున్నాడు!! ఆగ్రహించిన కొందరు నేతలు సింగనమల నియోజకవర్గానికి చెందిన కొందరు నేతలు, అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడుతోందని అసహనం వ్యక్తం చేస్తూ డీఎస్పీపై తీవ్రస్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వర్గాలు చెప్తున్నాయి.వాహనాల పట్టివేత, కేసులపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ పార్టీ అధిష్టానానికి వరుస ఫిర్యాదులు చేసినట్టు సమాచారం.



ఏ పార్టీ అయినా అక్రమం చేస్తే చర్యలు తప్పవు!!
డీఎస్పీ స్పష్టం
డీఎస్పీ వెంకటేశ్వర్లు పలు సందర్భాల్లో ప్రజలకు, మీడియాకు ఒకే మాటలో చెప్పిన విషయం.నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపినా, అక్రమ రవాణా చేసినా ఎవరికీ మినహాయింపు లేదు. ఏ పార్టీ అయినా చట్టం ఒకటే!!
ఈ నిష్పాక్షిక ధోరణిని కొంతమంది నాయకులు తమపై వ్యక్తిగత లక్ష్యసాధనగా తీసుకున్నట్టు సమాచార వర్గాలు చెప్తున్నాయి.

**అదే నేపథ్యంలో బదిలీ ఆదేశాలు?**

గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఒత్తిడి మధ్య,రూరల్ డీఎస్పీని హెడ్క్వార్టర్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ కావడం రాజకీయ వర్గాల్లో గుసగుసలకు కారణమైంది.బదిలీ సాధారణ పరిపాలనా చర్య అని అధికారికంగా ఎవరూ వ్యాఖ్యానించకపోయినా,**ఈ బదిలీ, అక్రమ రవాణాపై నిలువెత్తు పోరాటం చేసిన అధికారిపై ప్రతీకార చర్యేనా?**
అన్న ప్రశ్న సామాన్యుల మధ్య విస్తృతంగా వినిపిస్తోంది.

**పోలీసు వర్గాల్లో ఆవేదన!!**

ఈ ప్రాంతంలో నిజాయితీతో పనిచేసిన అధికారిపై వచ్చిన ఈ నిర్ణయం అనేక మంది పోలీసు సిబ్బంది, అధికారి వర్గాల్లో ఆవేదనకు కారణం అయిందని సమాచారం.అక్రమాలను అడ్డుకునే అధికారి బదిలీ అవ్వడం వల్ల,చట్టం ముందు అందరూ సమానమనే నమ్మకానికి దెబ్బ,నిజాయితీగా పనిచేసే అధికారులకు నిరుత్సాహం, అక్రమాలకు పరోక్ష ప్రోత్సాహం లభిస్తుందన్న భావన,ఉత్పత్తి అవుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రశ్న ఒక్కటే? నియమాలు కఠినంగా అమలు చేసినా, నిజాయితీగా పనిచేసినా,అధికారిపై బదిలీ రూపంలో మూల్యం చెల్లించాల్సిందేనా?
పోలీసు వ్యవస్థలో నిష్పాక్షికంగా చట్టం అమలు చేయాలంటే, ఇలాంటి నిర్ణయాలపై స్పష్టత, పారదర్శకత అవసరమని ప్రజల అభిప్రాయం.



# రెండు బైకులు ఢీ, ఆర్టీసీ బస్సు కింద దూరిన ద్విచక్ర వాహనం

**యువకులకు తీవ్ర గాయాలు**



**కూడేరు మేజర్ న్యూస్:-** అనంతపురం బళ్లారి జాతీయ రహదారిపై సాయంత్రం కూడేరు ప్రధాన రహదారి పై ఎస్టి కాలనీ సమీపంలో నాలుగు గంటలకు ఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని అనంతపురం వెళుతున్న ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు టైర్ కిందకి దూరడంతో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు, గాయపడిన వారిని స్థానికులు 108 వాహనం ద్వారా అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. క్షతగాత్రుల వివరాలు తెలియాల్సి ఉంది. కూడేరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు..

# ప్రత్యామ్నాయ సాగుకు ఉలవలు పంపిణీ

## కరణం ప్రభాకర్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** అనివార్య కారణాల వలన పంట సాగు చేయని రైతుల సౌకర్యార్థం రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్, టిడిపి ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు సబ్సిడీ ధరలపై ఉలవలు పంపిణీ చేపట్టినట్లు టిడిపి మండల కన్వీనర్ కరణం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని మలకవేము క్రాస్ లో సానేవారిపల్లి సచివాలయంలో, మలక వేమల, సానివారిపల్లి, నాగారెడ్డిపల్లి చెందిన గ్రామస్తులకు సబ్సిడీ ధరలపై ప్రభుత్వం అందిస్తున్న ఉలవ లును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరణం ప్రభాకర్, మలకవేమల పంచాయతీ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బండి మల్లికార్జున మాట్లాడుతూ రైతాంగ సమగ్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రైతుల అవసరాలు గుర్తించి పరిష్కరించడానికి రైతన్న మీకోసం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కరువు పరిస్థితులు కారణంగా వేరుశనగ సాగు చేయని రైతులు ఆర్థికంగా నష్టపోకూ డదనే ఆలోచనతో ప్రభుత్వం సబ్సిడీ ధరపై ఉలవలు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మండల రైతాంగ అవసరాల నిమిత్తం ప్రభుత్వం మండలానికి 600 క్వింటాళ్ల ఉలవలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆసక్తి కలిగిన రైతులు రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తా వెంకట నాయుడు,సూర్యనారాయణ, మాదాసు గంగాద్రి, వెంకటశివయ్య, మాజీ సర్పంచ్ వెంకట రమణ, సురేంద్ర నాయుడు, ఏ ఈ ఓ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజాతి ఆవుకు అరుదైన చికిత్స.. దూడ క్షేమంగా పుట్టటం రైతుల్లో ఆనందం



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మల్లిరెడ్డిపల్లి గ్రామంలో అరుదైన పశు వైద్య చికిత్స చేయడం జరిగింది. గ్రామానికి చెందిన రైతు రాజకుమారి కి గిరిజాతి మహారాష్ట్ర ఆవు ప్రసవం సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. ఈ ప్రక్రియలో గర్భసంచి పూర్తిగా బయటకు రావడంతో ఆవు స్పృహ కోల్పోయింది. పరిస్థితి విషమంగా మారడంతో కుటుంబం ఆందోళనకు గురైంది. వెంటనే సమాచారం అందుకున్న సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్ సుధాకర్ నాయక్ అత్యవసరంగా ఘటనాస్థలికి చేరుకుని చికిత్స ప్రారంభించారు. తన అనుభవం, సాంకేతిక నైపుణ్యంతో గర్భ సంచిని సరి చేసి, తగిన స్టిచింగ్, మందుల చికిత్స అందించారు. కొన్ని గంటల చికిత్స అనంతరం ఆవు స్పృహ లోకి రావడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.తన ప్రయత్నాలతో ఆవు, దూడ క్షేమంగా ఉన్నారని సుధాకర్ నాయక్ తెలిపారు. ఇలాంటి గర్భసంచి బయటకు వచ్చే కేసులు వెయ్యిలో రెండు మాత్రమే వస్తాయని, సమయ స్పూర్తి .. నైపుణ్యం ఉంటేనే ప్రాణాలు రక్షించగలమని ఆయన వివరించారు.ఈ అరుదైన చికిత్సను సకాలంలో విజయ వంతంగా నిర్వహించినందుకు వెటర్నరీ అసిస్టెంట్ సుధాకర్ నాయక్‌ను మండల పశు వైద్యాధికారి హరినాథ్ రెడ్డి అభినందించారు. గ్రామస్తులు, రైతులు కూడా సుధాకర్ నాయక్ సేవలను ప్రశంసిస్తూ..పశు వైద్య విభాగంపై విశ్వాసం మరింత పెరిగిందని పేర్కొన్నారు.

# గిట్టుబాటు ధర లేక... నష్టపోతున్న అరటి రైతులను ఆదుకోండి

### - జిల్లా కలెక్టర్‌కు వైఎస్ఆర్ సీపీ నాయకులు విజ్ఞప్తి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలో అరటి రైతులను ఆదుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే కలెక్టరేట్ ఎదుటే రైతులు ఉత్పత్తి చేసిన పంటలను ఉంచి నిరసన తెలియజేస్తామని స్పష్టం చేశారు. మంగళవారం అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, శింగనమల, కళ్యాణదుర్గం, ఉరవకొండ సమన్వయకర్తలు సాకే శైలజానాథ్, తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, పలువురు రైతులు కలెక్టర్ ఆనంద్‌ను కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో రైతాంగం పడుతున్న కష్టాలను వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక రెండు ఖరీఫ్ సీజన్లు, ఒక రబీ సీజన్ ముగిసిందని గుర్తు చేశారు. ఏ సీజన్‌లోనూ ప్రభుత్వం రైతులను ఆదుకున్న దాఖలా లేదన్నారు. ప్రస్తుతం అరటి రైతులు గిట్టుబాటు ధర లేక పంటను తోటలను వదిలేస్తున్నారని, పశువులకు మేతగా వేస్తున్నారని చెప్పారు. జిల్లాలో సుమారు 40 వేల ఎకరాల్లో అరటి సాగయితే 8 లక్షల టన్నుల వరకు దిగుబడి వచ్చేదని తెలిపారు. అరటి కోతలు ప్రారంభం అయినా ఎక్కడా గిట్టుబాటు ధర లేదని చెప్పారు. టన్ను రూ.1000 నుంచి రూ.2000 ఉంటే రైతులు బతికేదెలా అని ప్రశ్నించారు. డిసెంబర్‌లో మళ్లీ అరటి కోతలు ప్రారంభం అవుతాయని, తక్షణం ప్రభుత్వమే అరటి పంటను కొనుగోలు చేయాలని కోరారు. జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా చేస్తామని ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం తప్పితే ఇక్కడి రైతులకు కలిగిన ప్రయోజనం శూన్యమన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ప్రత్యేకంగా కిసాన్ రైళ్లను నడిపిన విషయాన్ని కలెక్టర్ ఆనంద్ దృష్టికి తీసుకెళ్లారు. రెండు, మూడు రోజుల్లో స్పందించకపోతే అరటి పంటను కలెక్టరేట్ వద్ద ఉంచి నిరసన తెలియజేస్తామని స్పష్టం చేశారు. ఖరీఫ్‌లో సాగు చేసిన మొక్కజొన్న, సజ్జ, పత్తి తదితర పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ అందించడంలోనూ విఫలమైందన్నారు. సుమారు రూ.230 కోట్ల వరకు ఇన్‌సబ్సిడీ, ఇన్సూరెన్స్ అందాల్సి ఉందని తెలిపారు. తక్షణం రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో రైతాంగం తరఫున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనలు చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నేతలు, రైతులు పాల్గొన్నారు.



## ప్రముఖ వాస్తు పండిట్ ధనుంజయ స్వామికి ఘన సన్మానం

**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణ పరిధిలో ఉన్నశ్రీ భూమానంద ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ వాస్తు పండిట్ ధనుంజయ స్వామి కి మంగళవారం ఏలూరు, రాజమండ్రి, వైజాగ్ నివాసులు స్వామికి శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

# నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు రంగనాథ్ కు ఘన సన్మానం



**మడకశిర, మేజర్ న్యూస్:** నియోజకవర్గ వ్యాప్తంగా 17 అనుబంధ కమిటీల అధ్యక్షుల నియామకంలో భాగంగా నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులుగా తెదేపా పార్టీ అధిష్ఠానం రంగనాథ్ ను నియమించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉన్న తెదేపా కార్యాలయంలో సోమవారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో రంగనాథ్ కు నాయకులు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రంగనాథ్ కు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గం రైతు సంఘం అధ్యక్షులు రంగనాథ్ మాట్లాడుతూ,నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులుగా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే టిటిడి పాలక మండలి సభ్యులు ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి, చందకచర్ల పంచాయతీ తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నా మీ కోసం కార్యక్రమం




**అగళి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఇనగలూరు, దొక్కలపల్లి, హెచ్ డి. హళ్లి, నరసంబుది గ్రామాలలో వ్యవసాయ, పట్టు పరిశ్రమ, ఇతర శాఖ అధికారులు రైతన్నా మీ కోసం కార్యక్రమం లో పాల్గొన్నారు, కూటమి ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న వివిధ రకాల పథకాలు గురించి రైతులకు వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు.పట్టు పరిశ్రమ లో రైతులకి గల వివిధ రకాల పథకాలు, ప్రోత్సహకాలు గురించి, మల్బరి నాటి సందుకు జనరల్ కేటగిరి రైతులకి ఎకరాకు రూ. 22500 , యస్.సి, యస్.టి రైతులకి ఎకరాకు రూ.27000, అలాగే టైపు 1 షెడ్డు వెడల్పు 20 అడుగులు పొడవు 50 అడుగులు ఉంటే పట్టు పరిశ్రమ ద్వారా రూ.337500, టైపు 2 షెడ్డు వెడల్పు 20 అడుగులు పొడవు 35 అడుగులు ఉంటే పట్టు పరిశ్రమ ద్వారా రూ.247500 లబ్ది పొంద వచ్చు అని అలాగే ఉపాధి హామీ ద్వారా మల్బరీ నాటుకున్నందుకు కూడా ప్రోత్సాహకాలు ఉన్నాయని రైతు సోదరులందరూ కూడా పట్టు గుళ్ల కేజీ రేటు దాదాపు 900 ఉందని అవకాశం ఉన్న రైతు సోదరుల మల్బరి పంట సాగు చేసి అధిక ఆదాయాన్ని పొందాలని మడకశిర డివిజన్ పట్టు పరిశ్రమ సహాయ సంచాలకులు హనుమంత రాయ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# రైతన్న సేవలో మంచి ప్రభుత్వం



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని తనకల్లు-1 రైతు సేవా కేంద్రం పరిధిలో మంగళవారం "రైతన్నసేవలో మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మహిళా మండలాధ్యక్షురాలు తోట సరోజమ్మ ఆధ్వ ర్యంలో గ్రామంలోని ప్రతి రైతు ఇంటికి తిరుగుతూ కరపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా తోట సరోజమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రెండో విడత నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఖాతాల్లో జమ చేయడం రైతులకు పెద్ద ఉపశమన మని పేర్కొన్నారు.అదేవిధంగా బిందు సేద్యం పై 90 శాతం సబ్సిడీ, ప్రత్యామ్నాయ విత్తన ఉలవలపై 80శాతం సబ్సిడీతో రైతన్నల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తున్నందుకు రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌కు గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. కార్యక్రమంలో రమణమ్మ, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భైరసముద్రంలో డ్రైనేజులను తలపిస్తున్న రహదారులు

### చూసి చూడనట్టు వెళుతున్న సంబంధిత అధికారులు



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బైరసముద్రం గ్రామంలోని బిసి కాలనీలోని రహదారులు గృహాలు నుండి విడుదలైన మురికినీరు రోడ్ల మీదకు వచ్చి అపరిశుభ్రంగా ఉండి, దోమలు వాలి చుట్టుపక్కల వారికి దోమలు వల్ల విష జ్వరాలు వస్తున్నాయి. ఈ దుర్గంధం విడుదలతున్న రహదారులపై పంచాయతీ అధికారులు ఎప్పుడూ కూడా బ్లీచింగ్ పౌడర్లు చెల్లలేదు. ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేసి సంబంధిత అధికారులపై చెర్ర తీసుకోవాలని కాలనీవాసులు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ సిద్దేశ్వరుని హుండి ఆదాయం రూ.3.29 లక్షలు

**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 25:** మండల పరిధిలోని హేమావతి గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పురాతన ఇది హెంజేరు సిద్దేశ్వర స్వామి ఆలయం నందు మంగళవారం ఈవో నరసింహారాజు మరియు ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్ నేతృత్వంలో హుండీ లెక్కింపు చేశారు. ఆలయ హుండి ఆదాయం ? 3,29,922/- రూపాయలు ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ కార్యాలయం రమేష్, మాజీ సర్పంచ్ కుమారస్వామి, ఎంపీటీసీ ఓంకార్ స్వామి, మాజీ ఎంపీటీసీ శివకుమార్, ప్రభాకర్, తిప్పజ్జా, కృష్ణమూర్తి, తిమ్మన్న, సిద్దేశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.



## నూతన డ్రైనేజీ పైప్ లైన్ పనులు ప్రారంభం

తాడిపత్రి, మేజర్ న్యూస్: పట్టణంలోని 30 వార్డ్ భగత్ సింగ్ నగర్‌లో శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి భగత్ సింగ్ నగర్ లో గత కొద్ది రోజుల క్రితం అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ నగర్ ప్రజలతో డ్రైనేజీ పనులు మంగళవారం ప్రారంభించినట్లు కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున తెలిపారు. అండర్ డ్రైనేజ్ పనులు చేపిస్తున్నందుకు వార్డ్ ప్రజలు ఎమ్మెల్యే జేసీ. అష్మిత్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు..